RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :223 శుక్రవారం , డిసెంబర్ 5, 2025, పేజీలు -20 వెల :5/-



# ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో ఆదిలాబాద్ అభివృద్ధి



ఏడాదిలోగా పనులు ప్రారంభిస్తాం

వ్యాపార కేంద్రంగా, వ్యవసాయ క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం

ఐబీ స్టేడియంలో ప్రజా పాలన విజయోత్సవ సభ

అమరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటిస్తాం

ఆదిలాబాద్ కు సాగు నీటిని అందిస్తాం

సన్నరకం వడ్లకు మద్దతు ధరతో బోనస్

హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లాను వ్యాపార కేంద్రంగా, వ్యవసాయ క్షేత్రంగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఎయిర్పోర్టు నిర్మాణంతో ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, పరిశ్రమలు వస్తాయని జిల్లా అభివృద్ధికి చెందుతుందని తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన విజయోత్సవ సభలో



జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద స్వామి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించారు. -మిగతా2లో



# హిల్ట్‌పాలసీపై పోరాటం కొనసాగిస్తాం..

ఇది ఆరంభం మాత్రమే.. సర్కార్‌కు కేటీఆర్ హెచ్చరికలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హిల్ట్ పాలసీకి సంబంధించి ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిల్ట్ పాలసీకి వ్యతిరేకంగా జీడిమెట్ల పారిశ్రామికవాడలో కేటీఆర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు పరిశ్రమలకు రాయతీపై విలువైన భూములు కేటాయించారని.. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో భూముల ధరలు ఇపుడు భారీగా పెరిగాయని తెలిపారు. జీడిమెట్ల ప్రాంతంలోని పారిశ్రామిక వాడలో రూ. 75 వేల కోట్ల వరకు విలువ చేసే భూములు ఉన్నాయని -2లో



## మినీ కశ్మీర్ గా ఆదిలాబాద్ ను మారుస్తాం: మంత్రి జూపల్లి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పేదల పక్షపాతి అయిన ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని, పేద విద్యార్థులు ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు రూ. 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పచ్చని అడవుల జిల్లా ఆదిలాబాద్ ను మినీ కాశ్మీర్ గా మారుస్తామని.. పర్యాటకాన్ని డెవలప్ చేస్తామని -మిగతా2లో



## కాంగ్రెస్ కండువాలతోనే ప్రచారం చేయండి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను గ్రామాలలో గళ్ళ గురించి చెప్పాలని డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని మేడిపల్లి, మైలారం,పెద్ద పర్వతాపూర్,చౌదర్ పల్లి,యావపూర్ తండా, మాచనపల్లి, మర్యాల, బొమ్మలరామారం, తదితర గ్రామాలలో మొదటి విడత గ్రామ పంచాయతీ సర్పంచ్ పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం పలు గ్రామాలలో వారు మాట్లాడుతూ.. -మిగతా2లో





## సెంటిమెంట్ రగిల్చి లబ్ధిపొందే యత్నం

బీఆర్ఎస్‌పై పీసీసీ చీఫ్ ఫైర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని..దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. -మిగతా2లో

## బీజాపూర్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

-19కి చేరిన మావోయిస్టుల మృతులు





**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్-దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య మరోసారి ఎదురు కాల్పులు జరిగాయి. బుధవారం జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు, ముగ్గురు డీఆర్జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్) జవాన్లు మృతి చెందారు. బుధ, గురువారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 19 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలి నుంచి మావోయిస్టుల మృతదేహాలతో పాటు పెద్దఎత్తున ఆయుధ, పేలుడు సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

## సర్ ప్రక్రియ..

సుప్రీం కోర్టు కీలక నిర్ణయం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇటీవల కేంద్రం ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో రెండో విడత స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ని ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రక్రియ బూత్ లెవల్ అధికారుల పై పని తీవ్ర ఒత్తిడి -మిగతా2లో

## విందుకు వన్యప్రాణులు మాజీ ఎమ్మెల్యే తనయుడు

వివాహ సందర్భంగా స్నేహితులకి దుప్పి మాంసం విందు

పరారీ లో నిందితుడు



**అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 4, తెలంగాణ పత్రిక**

అశ్వరావుపేట నియోజ కవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తన యుడు రఘు వివాహ సందర్భంగా తన స్నేహి తులకు మరియు శ్రేయోభి లాషులకు విందు ఏర్పాటు.మాజీ ఎమ్మెల్యే తనయుడు తన వివాహ వేడుక సందర్భంగా దుప్పులను వధించి -మిగతా2లో

# ఢిల్లీలో హై అలర్ట్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

పుతిన్ పర్యటన నేపథ్యంలో రెండు రోజుల పాటూ ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రత కొనసాగనుంది. రాజధాని చుట్టూ భద్రతా వలయం ఏర్పాటు చేశారు. పుతిన్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని నగరమంతా హై-అలర్ట్‌లో ఉంచారు. స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ (స్వాట్) బృందాలు, ఉగ్రవాద నిరోధక విభాగాలు, స్నిపర్‌లు, త్వరిత-ప్రతిచర్య బృందాలతో కూడిన బహుళ స్థాయి భద్రతా గ్రిడ్ ఏర్పాటు చేశారు. దాదాపు 5,000 మందికిపైగా పోలీసు సిబ్బందిని నగరంలో మోహరించారు.రెండు



రోజుల పర్యటన నిమిత్తం రష్యా అధ్యక్షుడు పుతిన్ గురువారం భారత్‌కు చేరుకోనున్నారు. పర్యటన సందర్భంగా వాణిజ్య, ఆరోగ్య, వ్యవసాయ, మీడియా, సాంస్కృతిక మార్పిడి వంటి రంగాలలో ఉభయ దేశాల మధ్య ఒప్పందాలపై -2లో

## సైబరాబాద్, రాచకొండ పోలీస్ వెబ్ సైట్లు హ్యాక్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సైబర్ నేరాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్న పోలీసులకే సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఏకంగా పోలీస్ శాఖకు -మిగతా2లో





## కోతుల సమస్యపై లోక్‌సభలో చర్చించిన

ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి





**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

కోతుల బెడదతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పెద్దమొత్తంలో వానరాలు పంటలను పాడు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ సమస్యను నివారించేందుకు జాతీయ స్థాయిలో కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కోతుల సమస్యపై గురువారం లోక్‌సభ జీరో అవర్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమస్య తమ శాఖ కిందకు రాదనికొన్ని ప్రభుత్వ శాఖలు తప్పించుకుంటున్నాయని.. -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

## మినీ కశ్మీర్ గా ఆదిలాబాద్ ను మారుస్తాం

**-మొదటిపేజీ తరువాయి:** పర్యాటకాన్ని డెవలప్ చేస్తామని ప్రకటించారు. దీంతో ఆదిలాబాద్ కు పెట్టుబడులు వస్తాయని.. యువకులకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దే గొప్ప సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. సీఎం సభలో మంత్రి మాట్లాడుతూ.. రైతు సంక్షేమంలో భాగంగా గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల చొప్పున నష్టపరిహారం అందించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం జరిగిన నష్టంపై చర్యలు తీసుకుని రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైజింగ్ తెలంగాణ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రజలందరి సమస్యల పరిష్కారానికి దూర దృష్టితో ప్రణాళిక రూపొందించి రాష్ట్రంలో లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులతో పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## కాంగ్రెస్ కండువాలతోనే ప్రచారం చేయండి

**-మొదటిపేజీ తరువాయి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతులకు భీమ, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సంఘాల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్టు వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కండువాలతో గుండెలనిండా ధైర్యంతో గ్రామంలోని ప్రచారం చేయాలన్నారు.వాటికి పూర్వవైభగం తెచ్చాలా ప్రతి కార్యకర్త పరిచేయాలని సూచించారు.ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,ప్రజా సంక్షేమం,సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రభావంతో ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారని, ప్రతి ఒక్కరికీ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే పథకాలకు ఆకర్షితులైన వారికి పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. పార్టీలోకి ఎవరైనా రావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ..సుప్రీం కోర్టు కీలక నిర్ణయం

**-మొదటిపేజీ తరువాయి:** ఈ క్రమంలో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బీఎల్‌వోలపై పనిభారం తగ్గించేందుకు అదనంగా సిబ్బందిని నియమించాలని ఆదేశించింది. ఎన్నికల కమిషన్ జారీ చేసిన సర్ ప్రక్రియలో విధుల నుంచి మినహాయింపు కావాలంటూ స్పష్టమైన కారణాలు చెప్పిన బీఎల్‌వోల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పింది. వారి స్థానంలో సమర్థులైన అధికారులు, ఇతర సిబ్బందిని కేస్ టూ కేస్ ఆధారంగా నియమించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## కోతుల సమస్యపై లోక్‌సభలో చర్చించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**-మొదటిపేజీ తరువాయి:** వానరాల సమస్య ఏ శాఖ కిందకు వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కోతుల సమస్య చిన్న విషయం లాగా అనిపిస్తోందని.. కానీ అందరూ ఈ సమస్య గురించి తెలుసుకుని నవ్వుతారని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని చాలా రాష్ట్రాల్లో కోతుల సమస్య ఉందని గుర్తుచేశారు.ఈ విషయంలో నోడల్ ఏజెన్సీ అవసరమని చెప్పారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కోతుల సమస్యను ప్రజలు ప్రస్తావిస్తున్నారని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఈ సమస్య ఒక ఎజెండాగా మారిందని పేర్కొన్నారు. వానరాల సమస్యను పరిష్కరిస్తే సర్పంచ్‌గా గెలిపిస్తామని ప్రజలు అంటున్నారని.. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఈ సమస్య తీవ్రంగా ఉందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.

## సైబరాబాద్, రాచకొండ పోలీస్ వెబ్ సైట్లు హ్యాక్

**-మొదటిపేజీ తరువాయి:** సైబర్ నేరాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్న పోలీసులకే సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఏకంగా పోలీస్ శాఖకు చెందిన రెండు వెబ్‌సైట్లను కేటుగాళ్లు హ్యాక్ చేశారు. సైబరాబాద్, రాచకొండ పోలీస్ వెబ్‌సైట్లను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. దీంతో వారం రోజులుగా రెండు కమిషనరేట్ల పోలీస్ వెబ్ సైట్లు పని చేయని పరిస్థితి. వెబ్ సైట్లలో మాల్వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీస్ స్టేషన్ల వివరాలతో పాటు పోలీస్ అధికారుల కాంటాక్ట్ నంబర్లు కూడా హ్యాక్‌కు గురైనట్లు తెలుస్తోంది. దీంతో రెండు కమిషనరేట్ల ఐటీ బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. సమస్యను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాయి. వెబ్ సైట్ల పునరుద్ధరణకు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ పర్యవేక్షణలో ఢిల్లీకి చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను పోలీసులు అప్డేట్ చేయిస్తున్నారు. మరోసారి హ్యాకింగ్‌కు గురి కాకుండా అధునాతన ఫైర్వాల్స్ ఐటీ టీమ్ ఆడిట్ చేస్తోంది. రెండు కమిషనరేట్లకు చెందిన వెబ్‌సైట్లకు హ్యాకింగ్ చేసిన ముఠాను పట్టుకునేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## రూపాయి పతనం..బీజేపీపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రూపాయి విలువ దిగజారింది. డాలర్‌తో పోలిస్తే మన రూపాయి విలువ 90కి పడిపోయింది. గురువారం ఉదయం ఆల్ టైమ్ కనిష్టస్థాయి 90.43కి చేరింది. ఈ నేపథ్యంలో కేంద్రం అవలంబిస్తున్న ఆర్థిక విధానాల వల్లే రూపాయి పతనమవుతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. గురువారం ఆయన పార్లమెంటు వెలుపల ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర అవలంబిస్తున్న విధానాల వల్లే రూపాయి పతనమైంది. భారత కరెన్సీకి ప్రపంచంలో విలువ లేదు. వారి విధానాల వల్లే రూపాయి బలహీనపడుతోంది. వారి విధానం బాగుంటే రూపాయి విలువ పెరిగి ఉండేది. రూపాయి పతనం.. మన ఆర్థిక వ్యవస్థ బాగోలేదని చూపిస్తుంది. మనం ఏది కావాలంటే అది చెప్పగలం. మనల్ని మనం అభినందించుకోవచ్చు. కానీ మన కరెన్సీకి ప్రపంచంలో విలువ లేదని చూపిస్తుంది' అని ఆయన అన్నారు.

# ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో ఆదిలాబాద్ అభివృద్ధి

**-మొదటిపేజీ తరువాయి:** ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పేద ప్రజల ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, త్వరలో హైదరాబాద్ లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతిపక్షాలను సైతం కలుపుకుని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 700 ఎకరాలలో ఎయిర్ పోర్టు ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో భూసేకరణకు జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎయిర్ పోర్ట్ కొరకు భూమి కేటాయిస్తే కేంద్ర ప్రభుత్వం అవసరమైన అనుమతులు, నిధులు మంజూరు చేసేందుకు అంగీకరించిందని, సంవత్సరం లోగా ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ పనులను ప్రారంభించి ఎయిర్ బస్సులను నడిపిస్తామని తెలిపారు.

**అమరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటిస్తాం**

ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని, కొమురం భీమ్, రాంజీ గోండు స్ఫూర్తితో ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించడమే కాకుండా అమరుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి, నష్టపరిహారం అందించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాబోవు 2 నెలలలో ప్రత్యేకమైన ప్రణాళికలు తీసుకొని ఇక్కడికే వచ్చి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న సమస్యలపై అధికారులను, ప్రజా ప్రతినిధులను ఒకచోట చేర్చి నివేదికలు స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఆదిలాబాద్ కు సాగు నీటిని అందిస్తాం**

గతంలో తుమ్మిడిహెట్టి నుండి చేవెళ్ల వరకు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 38 వేల 500 కోట్ల రూపాయలతో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అంచనా కొరకు టెండర్లు పిలవడం జరిగిందని, వ్యవసాయ భూములకు గోదావరి నీటి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆనాటి నిర్లక్ష్యన్ని సరిదిద్ది ఆదిలాబాద్ ప్రజలకు సాగు నీటిని అందించే బాధ్యత తీసుకుంటామన్నారు. రైతులను ఆదుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.

**సీసీఐ పునఃప్రారంభానికి కృషి**

ఆదిలాబాద్ ప్రాంతంలోని అపారమైన సున్నపు గనులను వినియోగించుకుని సిమెంటు కర్మాగారాలను నెలకొల్పి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు, ప్రభుత్వ వైద్య కళాశాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం**

ఖమ్మంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ మంజూరు చేసి పనులు ప్రారంభించామని, ఉమ్మడి ఆదిలాబాద్ లో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. దాని కోసం స్థల సేకరణ చేయాలని జిల్లాలోని ఎమ్మెల్యేలకు సూచించారు. ఎమ్మెల్యేలు తల ఒక చోటు పేరు చెబుతున్నారని.. తనకైతే ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఉందని తెలిపారు. యూనివర్సిటీకి గొండు వీరుడు కొమురం భీమ్ పేరు పెడితే బాగుంటుందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

**త్వరలో ఉద్యోగాలకు నోటిఫికేషన్**

ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజు నుండి భర్తీ చేసేందుకు కృషి చేసి 61 వేల మంది నిరుద్యోగులకు ఎల్.బి. స్టేడియంలో ప్రజల సాక్షిగా నియామక పత్రాలను అందించడం జరిగిందని తెలిపారు. పారదర్శకంగా పరీక్షల నిర్వహించి 562 మంది గ్రూప్ 1 అధికారులను నియమించామని, గ్రూప్ 2లో 785 మందికి, పోలీస్, వైద్య శాఖ తో పాటు ఇతర శాఖలలో ఉద్యోగాలు కల్పించి తెలంగాణ పునర్నిర్మాణంలో యువతను భాగస్వామ్యులను చేయడం జరిగిందని తెలిపారు. రాబోవు రోజులలో మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటామని, తెలంగాణ యువత అధికారులుగా, ఉద్యోగులుగా తెలంగాణ పునర్నిర్మాణంలో పాలు పంచుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో నిరుద్యోగులు తిరగకుండా బుద్దిగా చదువుకోవాలని తెలిపారు.

**మార్చ్ లో ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల పంపిణీ**

తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి 2 సంవత్సరాల కాలంలో 8 వేల 100 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆడబిడ్డలను 1 వేయి బస్సులకు యజమానులను చేసామని, సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, పెట్రోల్ బంకుల నిర్వహణకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలోని ఆడబిడ్డలను అన్ని వ్యాపార రంగాలలో ప్రోత్సహించి ఆర్థిక అభివృద్ధి సాధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు చీర సారె పెట్టే తెలంగాణ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో 65 లక్షల మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను అందించడం జరిగిందని, మార్చి-2026 నెలలో మున్సిపాలిటీలలోని మహిళలకు అందించడం జరుగుతుందని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసేందుకు కృషి చేస్తామని, కుటుంబ మర్యాదను నిలబెట్టే విధంగా ఆడబిడ్డలను ఇంటి యజమానులను చేశామని తెలిపారు.

**సన్నరకం వడ్లకు మద్దతు ధరతో బోనస్**

దేశంలోనే వరి పంట మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలబడిందని, రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్నామని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని తెలిపారు. చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించడం జరుగుతుందని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మంది ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారని తెలిపారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా అదిలాబాద్ మున్సిపల్ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్, కలెక్టరేట్ భవన సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్, పోలీస్ గృహ సముదాయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ అభివృద్ధి పనులకు శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం పట్టణ మహిళా సమాఖ్య %-% 160 స్వయం సహాయక సంఘాలకు 19 కోట్ల 69 లక్షల 33 వేల రూపాయల బ్యాంకు రుణం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ ప్రతినిధి పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# హిల్ట్‌పాలసీపై పోరాటం కొనసాగిస్తాం..

**-మొదటిపేజీ తరువాయి:** వాడలో రూ.75 వేల కోట్ల వరకు విలువ చేసే భూములు ఉన్నాయని మాజీ మంత్రి అన్నారు. రెండేళ్లలో ఒక్క ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టలేదని విమర్శించారు. ఇండ్లు కట్టవచ్చని, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కట్టవచ్చన్నారు. కానీ, ఇవేవీ చేయమంటున్నారని.. కనీసం శ్మశాన వాటికలకు కూడా స్థలం లేదన్నారు. కాలుష్యాన్ని నివారించాలని అనడంలో ఎవరికీ అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ ధరలో 30 శాతం ఇచ్చి ఏమైనా చేసుకోవచ్చని ప్రభుత్వం అంటోందన్నారు. ఐదు లక్షల కోట్ల కుంభకోణంపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయించిందని వెల్లడించారు. ప్రజల ఆస్తిని సరైన పద్ధతిలో వినియోగించాలని సూచించారు. ప్రజల కోసం వినియోగించాలని, గ్రీన్ ఇండస్ట్రీస్ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే ఆషాఢ సేల్ లాంటి ఆఫర్‌ను చూసి పారిశ్రామిక వేత్తలు మోసపోవద్దని తెలిపారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత వెనక్కు తీసుకుంటామన్నారు. చట్టం తీసుకొచ్చి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగం కావద్దని పారిశ్రామికవేత్తలను కోరారు. ఫ్యూచర్ సిటీ పేరిట అక్కడ, హిల్ట్ పేరిట ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరపణలు గుప్పించారు. కోకాపేటలో వందల కోట్లు... జీడిమెట్ల ప్రాంతంలో కోటి రూపాయలు అంటే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి... అవినీతి అనకొండ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు, దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారన్నారని... బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. హైదరాబాద్‌లో అందరికీ అవగాహన కల్పిస్తామని.. సమావేశాలు పెడతామని, న్యాయస్థానాల్లో పోరాడతామని స్పష్టం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, అఖిలపక్ష సమావేశాలు పెడతామన్నారు. నిజ నిర్ధారణతో పాటు ధర నిర్ధారణ చేస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రిడ్ పాలసీలో ఐటీ పరిశ్రమలు పెట్టమని చెప్పామని... దాన్ని ఎలా తప్పు పడతారని నిలదీశారు.ఎవరి ప్రయోజనాల కోసం ఈ భూములను ధారాదత్తం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. భూములను ప్రజలు, కార్మికుల కోసం ఉపయోగించుకోవాలన్నారు. హైదరాబాద్‌లో లక్షల మంది ఇండ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారని... వారికి ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరిట పేదల గుడిసెలు తొలగిస్తున్నారని... పెద్దవాళ్ళకు మాత్రం ధారాదత్తం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్ పాలసీ బయటకు ఎలా వచ్చిందని ప్రభుత్వం గింగిరాలు తిరుగుతోందన్నారు. దోపిడీ జరుగుతుంటే ఎవరో తెలంగాణ బిడ్డ సమాచారం ఇచ్చారని తెలిపారు. హిల్ట్ భూముల విషయంలో ఇది ఆరంభం మాత్రమే... పోరాటం ఇంకా కొనసాగిస్తామని, కార్మిక సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# సెంటిమెంట్ రగిల్చి లబ్ధిపొందే యత్నం..

**-మొదటిపేజీ తరువాయి:** హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని వెల్లడించారు మహేష్ గౌడ్. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. కాగా.. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, జగ్గారెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది. అలాగే రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్ షిప్‌లు అందజేశారు.

# ఢిల్లీలో హై అలర్ట్

**-మొదటిపేజీ తరువాయి:** పర్యటన సందర్భంగా వాణిజ్య, ఆరోగ్య, వ్యవసాయ, మీడియా, సాంస్కృతిక మార్పిడి వంటి రంగాలలో ఉభయ దేశాల మధ్య ఒప్పందాలపై సంతకాలు జరిగే అవకాశం ఉంది. భారత్-రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యం 25వ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ఈ పర్యటనలో రెండు దేశాల మధ్య 23వ ద్వైపాక్షిక సదస్సు జరగనుండడం విశేషం.పుతిన్ ప్రయాణించే విమానానికి రక్షణగా ఒకటి లేదా 2 విమానాలు వెన్నంటి ఉంటాయి. అధ్యక్షుడు ప్రయాణించే విమానం అత్యంత అధునాతనంగా ఉంటుంది. అత్యంత అధునాతన కమ్యూనికేషన్ వ్యవస్థ అందులో ఉంటుంది. క్షిపణి దాడులను తట్టుకునే రక్షణ వ్యవస్థ ఈ విమానం ప్రత్యేకత. అంతేగాక ఈ విమానంలో అణ్వస్త్ర కమాండ్ కంట్రోల్ బటన్ కూడా ఉంటుంది. గగనంలోనుంచే అధ్యక్షుడు అణ్వస్త్రాల ప్రయోగానికి ఆదేశించవచ్చు. విమానంలో అనేక సమావేశ గదులు, కాన్ఫరెన్స్ రూము, బెడ్‌రూము, బార్, జిమ్, మెడికల్ రూము ఉంటాయి. విమానం లోపలి భాగం బంగారు తాపడం కలిగి ఉంటుంది. ఏకకాలంలో 262 మంది ఇందులో ప్రయాణించవచ్చు. ఏకబిగిన 11,000 కిలోమీటర్లు ఇది ప్రయాణించగలదు.

## విందుకు వన్యప్రాణులు మాజీ ఎమ్మెల్యే తనయుడు

**-మొదటిపేజీ తరువాయి:**



అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తనయుడు రఘు వివాహ సందర్భంగా తన స్నేహితులకు మరియు శ్రేయోభిలాషులకు విందు ఏర్పాటు. మాజీ ఎమ్మెల్యే తనయుడు తన వివాహ వేడుక సందర్భంగా దుప్పులను వధించి స్నేహితులు, శ్రేయోభిలాషులకు విందు ఏర్పాటు చేసిన ఘటన పెద్ద ఎత్తున కలకలం రేపుతోంది. అడవి జంతువులను చంపడం వన్యప్రాణి సంరక్షణ చట్టానికి వ్యతిరేకమని గుర్తించిన అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ బుక్ చేశారు. వివాహ విందుకు భారీ సంఖ్యలో అతిథులను ఆహ్వానించారని, ఆ సందర్భంలో దుప్పుల మాంసంతో విందు చేసినట్లు ప్రాథమిక విచారణలో బయటపడింది. దీనిపై అటవీధికారులు స్వయంగా దర్యాప్తు ప్రారంభించి ఐదు వన్యప్రాణులను దుప్పులు వెంటాడి వేటాడి తుపాకులతో కాల్చి వాటిని హతమార్చి భోజనాల్లో విందుగా ఏర్పాటు చేశారు. ఆధారాలు సేకరించడంతో ఎఫ్ఐఆర్ నమోదైంది. సంబంధిత వ్యక్తుల నుండి వివరాలు సంపాదిస్తున్నట్టు, ఈ ఘటనలో పాలుపంచుకున్నవారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలిపినట్లు తెలుస్తోంది. ఈ కేసు వెలుగులోకి రావడంతో సామాజిక వర్గాల్లో, ముఖ్యంగా పర్యావరణ కార్యకర్తల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

## అభివృద్ధి శూన్యంపై గ్రామ ప్రజల ఆత్మ విమర్శ: కవ్వాల్ ఎన్నికల్లో గతాన్ని నిలదీస్తున్న ఓటరు!

**-మన ఊరు - మనమే మార్చుకోవాలి:**
**-కవ్వాల్ ఓటరు చేతిలో చారిత్రక తీర్పు!**
**-సర్పంచ్, ఉపసర్పంచ్ పీఠాల కోసం 'అధికార యుద్ధం': కవ్వాల్‌లో చివరి క్షణం వరకు ఉత్కంఠ!**

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 04:

మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామ పంచాయితీలో జరుగుతున్న స్థానిక ఎన్నికలు ఈసారి కేవలం అభ్యర్థుల గెలుపు ఓటములకే పరిమితం కావడం లేదు. ఇది కవ్వాల్ గ్రామ గత వైఫల్యాలపై ప్రజాగ్రహం, మరియు భవిష్యత్తు అభివృద్ధి ఆకాంక్షల కలయికతో కూడిన ఎన్నిక.

**యువ నాయకత్వానికే యువత మద్దతు: లాకావత్ సక్రు కేంద్ర బిందువు**

సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న లాకావత్ సక్రు పేరు గ్రామ ప్రజల నాలుకలపై నానుతోంది. గ్రామంలో ఉన్నత విద్య అభ్యసించిన యువత, సక్రును గెలిపించి గ్రామ పాలనలో పెను మార్పు తీసుకురావాలని ఆశిస్తున్నారు. ముఖ్యంగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కవ్వాల్‌కు చారిత్రక ప్రాధాన్యత ఉన్నప్పటికీ, గత రెండు మూడు దశాబ్దాలుగా మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు వెనుకబడి ఉన్నాయనే ఆవేదన గ్రామంలో బలంగా ఉంది. ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిధులు కేటాయిస్తున్నా, ఆ నిధులు ఎందుకు గ్రామ ముఖచిత్రాన్ని మార్చలేకపోయాయో ప్రశ్నించుకోవాల్సిన సమయం వచ్చిందని లాకావత్ సక్రు వర్గం గట్టిగా వాదిస్తోంది. ఈ ఎన్నికల్లో ఓటు వేయడం అంటే కేవలం ఒక వ్యక్తిని ఎన్నుకోవడం కాదు, గత పాలనలో జరిగిన తప్పిదాలకు బుద్ధి చెప్పి, అభివృద్ధికి పునాది వేయడం అని వారు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. 10 వార్డుల కౌన్సిల్ - ఉపసర్పంచ్ మాతృక సర్పంచ్ ఎన్నిక ఎంత కీలకంగా ఉందో, వార్డు మెంబర్ ఎన్నికల ద్వారా ఏర్పడే కౌన్సిల్ అంతకంటే ఉత్కంఠగా మారింది. మొత్తం 10 వార్డుల్లో 5 వార్డులు ఏకగ్రీవం (2, 3, 4, 5 వార్డులు) కాగా, మిగిలిన 5 వార్డుల్లో తీవ్రమైన పోటీ నెలకొంది. గణాంకాలు గమనిస్తే: 1, 7, 10 వార్డుల్లో త్రిముఖ లేదా చతుర్ముఖ పోటీ ఉంది. ముఖ్యంగా 10వ వార్డులో నలుగురు మహిళా అభ్యర్థులు (ఉదారం భాగ్యలక్ష్మి, ఎలుక లక్ష్మి, రాథోడ్ శిల్ప, లాకావత్ కవిత) ఉండటం గెలుపోటముల సమీకరణాలను మరింత ఆసక్తికరంగా మార్చింది. ఉపసర్పంచ్ లెక్క: సర్పంచ్ విజేత ఎవరైనప్పటికీ, ఈ కొత్తగా ఎన్నికయ్యే 10 మంది వార్డు మెంబర్లలో మెజారిటీ మద్దతు ఎవరికి దక్కుతుంది అనే అంశంపై




ఉపసర్పంచ్ పీఠం ఆధారపడి ఉంటుంది. ఈ వార్డుల పోటీదారులు ఉపసర్పంచ్ పదవిని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్నారనేది బహిరంగ రహస్యం.

**యువతకు పిలుపు: 'బుద్ధి చెప్పండి, మార్పుకు నాంది పలకండి'**

ఈ ఎన్నికల్లో కీలకాంశం ఏమిటంటే, నిస్సత్తువగా ఉన్న గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు యువత తమ శక్తిని ఏకం చేయడం. "మీ ఆత్మసాక్షి... మన ఊరు... మన పల్లె... ఇప్పుడే డెవలప్ చేసుకోకపోతే మరెప్పుడూ కాదు!" అనే బలమైన నినాదం కవ్వాల్ ఓటరును ఆలోచింపజేస్తోంది. ఎన్నికల ఫలితాలు కవ్వాల్ గ్రామ పంచాయితీకి ఒక సరికొత్త పరిపాలనా అధ్యాయాన్ని పరిచయం చేస్తాయా? లేదా పాత పద్ధతులే కొనసాగుతాయా? అనేది ఈసారి ప్రజలు వేసే ఒక్క ఓటుపై ఆధారపడి ఉంది.

# భిక్కనూర్ పంచాయతీ వార్

**-9187 ఓటర్లు 9 మంది సర్పంచ్ అభ్యర్థులు!**
**-మహిళలు 4361 - పురుషులు 4825**
**- కీలకం కానున్న యువత**

-భిక్కనూరు, డిసెంబర్ 04 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి జోరుగా సాగుతోంది. ఈ ఎన్నికల బరిలో కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు గ్రామ పంచాయతీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇక్కడ దాదాపు 9,187 మంది ఓటర్లు ఉండగా, సర్పంచ్ పీఠాన్ని దక్కించుకోవడానికి ఏకంగా తొమ్మిది (9) మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

**నువ్వా-నేనా పోటీ**

జిల్లాలో అత్యధిక ఓటర్లు కలిగిన పంచాయతీల్లో భిక్కనూరు ఒకటి. ఇక్కడ ఓటర్ల సంఖ్య మున్సిపాలిటీకి ఏమాత్రం తీసిపోని విధంగా ఉంది. ప్రధానంగా అధికార పార్టీకి మద్దతిస్తున్న అభ్యర్థులు, ప్రతిపక్ష పార్టీల మద్దతుదారులు, మరియు స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలవడంతో... భిక్కనూరు సర్పంచ్ పోరు తొమ్మిది కోణాల త్రిముఖ పోటీగా మారింది.

**గెలుపు కీలకం**

ఓట్ల చీలిక అంశం సర్పంచ్ అభ్యర్థి ని ప్రభావితం చేసేలా ఉంది అనడంలో అతిశయోక్తి లేదు అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ఉండటం వలన, ఓట్లు తీవ్రంగా చీలిపోయే అవకాశం ఉంది. దీంతో స్వల్ప ఆధిక్యంతో గెలుపోటములు నిర్ణయించే అవకాశం ఉంటుంది.

**ప్రధాన సమస్యలు:-**

గ్రామంలో మౌలిక వసతులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, మరియు నిరుద్యోగ సమస్యలు ప్రధాన అంశాలుగా ఉన్నాయి. అభ్యర్థులందరూ ఈ అంశాలపైనే ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

**యువత ఓటు కీలకం:-**



9,187 మంది ఓటర్లలో యువత శాతం అధికంగా ఉండటం వలన, వారి ఓటు ఎవరికి పడుతుందనేది గెలుపునకు కీలకం కానుంది. ఈ ఎన్నికల్లో భిక్కనూరు ప్రజలు ఎవరికి పట్టం కడతారో, ఈ తొమ్మిది మందిలో సర్పంచ్ పీఠాన్ని దక్కించుకునే అదృష్టవంతులు ఎవరో తేలాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు. భిక్కనూరు ఎన్నికల ఫలితం జిల్లా రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

## ప్రచారంలో పాల్గొన్న ఆరుర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి- నాయికోటి లావణ్య మధు

**- గ్రామ అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా చూసుకుంటా..**

సదాశివపేట,డిసెంబర్ 4, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట మండల పరిధిలోగల ఆరుర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నాయికోటి లావణ్య మధు ప్రచారం గురువారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వారికి తెలుపడం జరిగింది.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లేకున్నా పది సంవత్సరాలుగా గ్రామంలో చాలా అభివృద్ధి చేశాను, ఈసారి కూడా గెలిపించి ఆశీర్వదిస్తారని అని అన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్నందున టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఈ ప్రచారంలో వార్డు మెంబర్లు విట్టల్, భారత్, భాగ్యలక్ష్మి, అంజయ్య,నాగేష్,జయలక్ష్మి, భారతమ్మ, రుస్తుం బి, వి.నాగేష్ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## కొణిజేటి రోశయ్య: ఆర్థిక ప్రజ్ఞాశాలి సేవలు చిరస్మరణీయం - కలెక్టర్ కుమార్ దీపక్ నివాళి

**-నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు రూపం కొణిజేటి రోశయ్య**

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 04:

మంచిర్యాల జిల్లా లోని గురువారం రోజున సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో తనదైన ఆర్థిక పట్టు, నిస్వార్థ సేవతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చెరగని ముద్ర వేసిన దివంగత ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆయన సేవలను స్మరించుకున్నారు. రోశయ్య అందించిన సేవలు చారిత్రకమని, చిరస్మరణీయమని కలెక్టర్ ప్రశంసించారు. గురువారం నాడు నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన అధికారిక వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, యువజన క్రీడా సేవల అధికారి హనుమంత్ రెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులతో కలిసి ఆయన రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ వందనం సమర్పించారు. బడ్జెట్ ప్రవీణుడు: ఆర్థిక క్రమశిక్షణకు ఆదర్శం ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రోశయ్యను ముఖ్యంగా ఆర్థిక మంత్రిగా ఆయన సమర్థత గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన రికార్డు స్థాయిలో అనేకసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇది ఆయనకున్న ఆర్థిక విషయ పరిజ్ఞానం, పాలనా దక్షతకు నిదర్శనం" అని అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన చేసిన కృషి, తీసుకొచ్చిన వినూత్న సంస్కరణలు రాష్ట్రాభివృద్ధికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. గవర్నర్‌గా విశిష్ట సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాక, పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు గవర్నర్‌గా కూడా రోశయ్య విశిష్ట సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. రాజకీయాల్లో ఆయన ప్రదర్శించిన స్వచ్ఛత, విలువలు నేటి తరానికి ఆదర్శనీయమని ఉద్ఘాటించారు. "అధికారికంగా ఈ



మహనీయుడి వర్ధంతిని నిర్వహించుకోవడం మనకు ఎంతో సంతోషాన్ని, స్ఫూర్తిని ఇస్తుంది" అని కలెక్టర్ అన్నారు. చివరిగా, మహనీయులు నిర్దేశించిన ఆశయాల సాధనలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి, పౌరుడు తమ వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కలెక్టరేట్లో ఘనంగామాజీ సీఎం రోశయ్య వర్ధంతి

కామారెడ్డి , డిసెంబర్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్, దివంగత శ్రీ కె. రోశయ్య గారి వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ లో ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు ఎన్. వెంకట్ రెడ్డి - జిల్లా అధ్యక్షుడు, ఎం. చెక్రధర్ - అసోసియేట్ అధ్యక్షుడు సాయి రెడ్డి - జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు .

## బిక్కనూరు జర్నలిస్టుసత్యం కుటుంబాన్ని ప్రభుత్వంఆదుకోవాలి

కామారెడ్డి ,డిసెంబర్ 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిక్కనూరు మండలానికి చెందిన జర్నలిస్టు సత్యం కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో కార్యదర్శి వెంకటేశ్వర్లను కలిసారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందజేయాలని కోరారు. సత్యం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆయన ముగ్గురు కుమార్తెల ఉన్నత చదువుల కోసం అన్ని విధాల ఆర్థికంగా సహకరించాలని తెలిపారు. భార్యకు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లతీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్, ఆబిద్, శంకర్, నాయకులు ఇంద్రసేనారెడ్డి, వెంకటేష్, శ్రీకాంత్, అర్షద్, రామేశ్వర్ రావు, మాజీద్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లు నందినికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దొంతమాల కిషోర్ కుమార్

కూకట్‌పల్లి డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతమాల కిషోర్ కుమార్ (కే.కే.డి) నగరంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దొంతమాల కిషోర్ కుమార్ మాట్లాడుతూ, బట్టి విక్రమార్క సతీమణిగా మల్లు నందిని నియోజకవర్గం ప్రజలతోపాటు తెలంగాణలోని పేదప్రజల సంక్షేమానికి, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి : కుమార్ యాదవ్

కూకట్‌పల్లి డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక)



హిందూ దేవుళ్లను అవహేళన చేస్తూ మాట్లాడి ప్రజల మనోభావాలను దెబ్బతీసిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గుండె గణేష్ నేతృత్వంలో మెట్రో స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ, గౌరవప్రదమైన ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను అవహేళన చేస్తూ మాట్లాడటం దారుణమన్నారు. కాంగ్రెస్ పాలనలో సనాతన ధర్మానికి రక్షణ కరువైందని, దేవాలయాలు, హిందువులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేసి హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ సర్కారుకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ లు గ్రామాలల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలి

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక( డిసెంబర్, 4)

సర్పంచ్ లు గ్రామాలల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తగా ఏకగ్రీవమైన సర్పంచ్ లకు సూచించారు. గురువారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను గణపురం మండలం బుద్దారం ఏకగ్రీవ సర్పంచ్ విడిదినేని శ్రీలత - అశోక్, పన్నెండు మంది ఏకగ్రీవ వార్డు సభ్యులు మరియు రేగొండ మండలం కొత్తపల్లి(బి) గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ బూతం రజిత - రమేష్ లు మర్యాదపూర్వకంగా పూల బొకేలు అందించి కలిశారు. అనంతరం ఎమ్మెల్యే సర్పంచ్ లకు శాలువాలు కప్పి, స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యతతో, అభివృద్ధి లక్ష్యంతో ఏకగ్రీవంగా సర్పంచ్ లను ఎన్నుకోవడం సంతోషమన్నారు. ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, తాగు నీరు, విద్యా, ఆరోగ్య రంగాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో అవసరమైన చోట పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.గణపురం మండలం బుద్దారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొమురాజు భద్రయ్య కాంగ్రెస్ పార్టీ లో చేరగా, భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# దత్త జయంతి పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్

**కూకట్‌పల్లి డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక)**



దత్త జయంతి సందర్భంగా భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో నిర్వహించిన వేడుకల్లో మూసాపేట్ డివిజన్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, జిల్లా గోపాల్, తూము మనోజ్ కుమార్, శ్రీనివాసులు , తుకారాం, మాజీ చైర్మన్ ఉమాపతిగౌడ్, రామ్మోహన్, వెంకటేష్, కోటిరెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పసల్ వా డిమండలం విద్యాపీఠంలో ఘనంగా దత్త జయంతి వేడుకలు

**సంగారెడ్డి డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.........**



సంగారెడ్డి మండలము పసల్వాది శివారులోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో గురువారం దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతి శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి పాదాలను ఊరేగించారు. అనంతరం పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి నిర్వహించారు. సంవత్సరానికి ఒక్కరోజు జరిగే ఈ కార్యక్రమానికి అశేష జనం రావడం ఇది మొదటిసారి అని పీఠాధిపతి తెలపడం జరిగినది. దత్తాత్రేయ గారి జయంతి సందర్భంగా వచ్చినటువంటి ప్రజలందరి దీవెనలు ఆయన ఎల్లప్పుడూ ఉంచుతారని అలాంటి దీవెనలు ఎప్పుడూ ప్రజలు తీసుకొని దేవుళ్లను నమ్ముకుని ఉంటే సర్వరోగ నివారణ ఉంటుందని పీఠాధిపతి తెలిపారు. దత్తాత్రేయ స్వామి పాదాలను ఊరేగించడంతో సకల పాపాలు వెళ్లిపోతాయని ఆచార ప్రకారం అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఈ వేడుకల్లో భక్తులు పాల్గొనడం జరిగినదని తెలిపారు.

# బండారి లేఔట్ అసోసియేషన్ ఎన్నికలు పారదర్శకంగా జరగాలి...!

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4:**

నిజాంపేట్ బండారి లేఔట్‌లో అసోసియేషన్ ఎన్నికలు శాంతియుతంగా, న్యాయంగా, సంపూర్ణ పారదర్శకతతో జరగాలని కాలనీవాసులు కోరుతున్నారు. గత మూడు పర్యాయాల్లో కొద్దిమంది అనుచరులతో కలిసి అదే వ్యక్తిని ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడం జరుగుతుండటంపై కాలనీ వాసులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం కాలనీ ప్రజల భాగస్వామ్యం లేకుండా జరిగే ఎన్నికలు న్యాయబద్ధత కోల్పోతాయని, ఇకపై అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని స్పష్టం చేశారు. ఎన్నికలు నిజమైన అభిప్రాయాల ప్రతిబింబంగా నిలవాలంటే ముందుగా రాజకీయాలకు సంబంధం లేని నిష్పక్షపాత వ్యక్తులతో ఎలెక్షన్ కమిటీ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు సూచించారు. కమిటీ ఆధ్వర్యంలో కాలనీలో నమోదు చేసిన అన్ని హౌస్ ఓనర్ల జాబితాను బైలాస్ ప్రకారం సిద్ధం చేసి నోటీస్‌బోర్డుపై ప్రకటించాలని, ఎవరైనా పేరు తప్పిపోయినట్లయితే సవరించుకునే అవకాశం ఇవ్వాలని వారు తెలిపారు. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పదవులను స్పష్టంగా ప్రకటించి, ఆసక్తి గల వారు నామినేషన్లు దాఖలు చేసుకునే విధంగా అవకాశం ఇవ్వాలన్నారు. ప్రతి నామినేషన్‌కు ఒకటి లేదా రెండు ప్రపోజర్లు ఉండే నిబంధన ఉండాలనేది వారి అభిప్రాయం. ప్రచారంలో వ్యక్తిగత దూషణలు లేకుండా, శాంతియుతంగా, కాలనీ అభివృద్ధిపై మాత్రమే అభ్యర్థులు మాట్లాడాలన్నారు. ప్రభుత్వ పనులను తాము చేసిన విజయాలుగా చూపించడం సరికాదని, వాట్సాప్ గ్రూపుల్లో గందరగోళం రేపే విధంగా ప్రచారం చేయరాదని కాలనీ ప్రజలు స్పష్టం చేశారు. ఓటింగ్‌ను సీక్రెట్ బ్యాలెట్ ప్రకారమే నిర్వహించి, ఓటర్లు ఒక్కొక్కరుగా వచ్చి రహస్యంగా ఓటు వేయగలిగేలా ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్‌ను ఎలెక్షన్ కమిటీ సమక్షంలో నిర్వహించి అభ్యర్థులకు కూడా అక్కడ ఉండే అవకాశం ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఫలితాలను వెంటనే ప్రకటించి నోటీస్‌బోర్డుపై ప్రదర్శించడంతో పాటు, కొత్త కమిటీ బాధ్యతలు చేపట్టే తేదీని నిర్ణయించాలి అని సూచించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం రికార్డుల రూపంలో భద్రపరచడం భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా చేస్తుందని నివాసితులు పేర్కొన్నారు. పారదర్శక ఎన్నికలు కాలనీ అభివృద్ధికి పునాది వేస్తాయని, అలా జరగని పక్షంలో కొత్త కొత్త అసోసియేషన్లు పుట్టుకొచ్చే పరిస్థితులు ఏర్పడి కాలనీ బిన్నత్వంలో ఏకత్వానికి భంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ట్రాఫిక్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన పిఎస్ఆర్ టీమ్

**(తెలంగాణ పత్రిక డిసెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



ఖమ్మం నగరం ఖమ్మం ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన పిఎస్ఆర్ టీం ఈ కార్యక్రమంలో సిఐని శాలువతో బొకేతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో శాంతి భద్రత విషయంలో రాజీ పడేదేలేదని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన చర్య చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ టీమ్ టెలికాం డైరెక్టర్ ఇమామ్ బాయి ఉమ్మినేని కృష్ణ, మందవడపు నాగేశ్వనాగేశ్వరరావు, మోత్కూరి శ్రీనివాసరావు, దుర్గ అన్న మొగిలిచర్ల సైదులు కరాటే వేణు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత అధికారి పాటలు విద్యార్థులకు ఆనందం అంజయ్య దేశానికి ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దుతారు

**సంగారెడ్డి డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి మండలంలోని నాగారం ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత మండల అధికారి, అడ్వకేట్ డి అడబయ్య విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా బోధించడం వల్ల మానసిక ఆనందం కలుగుతుందని సమయం దొరికినప్పుడల్లా విద్యార్థులతో గడపడం వల్ల మానసిక ఆనందం కలుగుతుందని, సమయం దొరికినప్పుడల్లా విద్యార్థులతో గడపడం సంతోషాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు తమకు దగ్గరలోని పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు బోధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో పిల్లలకు పాఠాలు చెబితే ఒక వంద మందికి మనం పాఠాలు చెప్పినట్లయితే అందులో ఐదు మంది అయినా కోటేశ్వరులు అయితారు. అప్పుడు నెమరు వేసుకుని ఫలానా ఉపాధ్యాయుడు మాకు పాఠాలు నేర్పించాడు ఆయన వల్ల మేము కోటీశ్వరులు అయ్యామని పదిమందికి వారు దానం చేయడం జరుగుతుంది. దేశం అభివృద్ధి చెందుతుంది అంటే ఓన్లీ ఉపాధ్యాయుల వల్ల ఎందుకంటే ప్రతి విద్యార్థి చదివేది ఉపాధ్యాయుడి దగ్గరని ఏ కోటీశ్వరుడైన పేదవాడైనా అందరూ ఉపాధ్యాయుని దగ్గర చదువుకునే పై స్థాయికి వెళ్తారని ఉపాధ్యాయులు అడువయ్య తెలిపారు. ఎంతోమందికి బోధించి ఆయన ఎంతోమందికి అందించడంలో దీటుగా సమాధానం చెబుతాడు జిల్లాలో అతని మించిన ఉపాధ్యాయులు ఎవరు ఉండరని సమయము వచ్చినప్పుడల్లా విద్యార్థులకు పాఠాలు చెప్పడం అంటే చాలా అదృష్టమని ఉపాధ్యాయులు కూడా అనుకుంటున్నారు. సమయం గడపడం



దేశానికి ఉత్తమ పౌరులను చేయడమే దేశానికి సేవ అందుతుందని ఆయన భావిస్తున్నారు. ఇలాంటి అప్పుడు ప్రతి ఉపాధ్యాయుడు వీలున్నప్పుడు వెళ్లి ఆ దగ్గర్లోని పాఠశాలలో ఆయనకు నచ్చిన పాటలు బోధించి పిల్లలకు నచ్చే విధంగా పాఠాలు చెప్పినట్లయితే వారి జీవితం కూడా ఒక ఆనందమయం అవుతుందని ఆయన తెలిపారు.

# ఏండ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహము

**- అధికారుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరిన. బీసీ బాలుర హాస్టల్**
**-బందెల దొడ్డి కన్నా అద్మానంగా మారిన వైనం.**
**-అత్యంత ప్రమాదం పొంచి ఉండడంతో విద్యార్థుల భయాందోళనలు.**

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 4**

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఎటువంటి అభివృద్ధి నోచుకొని ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్ ఎన్నిసార్లు దరఖాస్తు రూపంలో నివేదికల రూపంలో అధికారులకు తెలియజేసిన అటుపక్క చూసే నాధుడే లేడు చులకనతో చిన్నబోయిన బీసీ బాలుర వసతి గృహము. ఈ హాస్టల్లో అరవై మంది విద్యార్థులతో ఉంటున్న ఈ హాస్టల్ వర్షాకాలం సమయంలో హాస్టల్ భవన స్లాపపై నీరు నిలువచేరి గదుల్లో కురుస్తూ.క్రమంగా స్లాపు పెచ్చులుగా ఏర్పడి. రాత్రివేళ నిద్రిస్తున్న విద్యార్థులు తలలపై స్లాబ్ పెచ్చులు రాలి పడడంతో ఏ క్షణంలో నైనా ఈ బిల్డింగు కూలిపోతుందేమోనని విద్యార్థులు భయపడుతు భయాందోళన చెందుతున్నారు. హాస్టల్ చుట్టూ అత్యంత బురదమయంగా పిచ్చి మొక్కలు ఉండడంతో రాత్రివేళ పాములు తేళ్లు వచ్చే అవకాశం ఉందని. విద్యార్థులు కొందరు భయపడి వారి వారి నివాసమునకు వెళ్ళిపోతున్నారు. హాస్టల్లో విద్యార్థులకు సరైన బెడ్లు లేక మరుగుదొడ్లు లేక మరియు హాస్టల్ ఆవరణం చుట్టూ పక్క ప్రహరీతో పాటు గేటు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇది ఇలాగే కొనసాగితే బీసీ బాలుర వసతి గృహం కూడా ఎత్తివేసే అవకాశ%శ% ఏర్పడుతుంది. గతంలో కూడా వెంకటాపురంలో ఎస్సీ బాలుర వసతి హాస్టల్. ఎస్సీ బాలికల హాస్టల్. కూడా వసతులు ఉండేవి కానీ ఇప్పుడు చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇక్కడ గిరిజన బాలికల హాస్టల్ గిరిజన బాలుర హాస్టల్స్ తో పాటు ఎస్సీ బాలుర మరియు ఎస్సీ బాలికల హాస్టల్ . ఏర్పాటు చేయాలని. అధికారులని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రజలు కోరుకుంటున్నారు. మరియు రాజ్యాంగం లోని ఆర్టికల్ 21ఏ ప్రకారం ప్రతి ఒక్కరికి విద్య హక్కు ద్వారా. కులం మతం లింగ వర్ణం అనే బేధం లేకుండా విద్యను ప్రతి ఒక్కరికి కల్పించాలని. తక్షణమే. ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహమునకు నిధులు కేటాయించి మరమ్మతులు చేసే విధంగా బీసీ బాలుర హాస్టల్ సంబంధిత జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తక్షణమే చొరవ తీసుకోవాలని విద్యార్థులు. వారి తల్లిదండ్రులు స్థానిక ప్రజలు వారికి విజ్ఞప్తి చేశారు.

# రూపకల్పన-పరంజాలపై అవగాహన పెంపు

**-క్షేత్ర సందర్శనలో ఆచరణాత్మక అనుభవం పొందిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు**

**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక**

గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఐదో సెమిస్టర్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన క్షేత్ర సందర్శనలో నిర్మాణ రంగానికి సంబంధించిన రూపకల్పన (ఫార్మ్ వర్క్), పరంజా వ్యవస్థలపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. నిర్మాణంలో కాంక్రీటుకు కావలసిన ఆకారం ఇవ్వడానికి ఉపయోగించే ఫార్మ్ వర్క్, భవనాలలో ఎత్తైన ప్రదేశాల్లో పనులు చేయడానికి ఉపయోగించే స్కాఫోల్డింగ్ వ్యవస్థల పనితీరును విద్యార్థులు సమగ్రంగా అధ్యయనం చేశారు. కలప, ప్లైవుడ్, లోహంతో రూపొందించే వివిధ రకాల ఫార్మ్



వర్క్‌లను పరిశీలిస్తూ, ప్రతి నిర్మాణ అవసరానికి అనుగుణంగా వాటిని ఎలా ఎంచుకుంటారో అర్థం చేసుకున్నారు. అలాగే, నిర్మాణంలో ఉన్న భవనాన్ని సందర్శించడం ద్వారా సిద్ధాంతం%-%అభ్యాసం మధ్యనున్న అంతరాన్ని విద్యార్థులు తగ్గించుకున్నారు. లోడ్ బదిలీ విధానాలు, మద్దతు వ్యవస్థలు, నిర్మాణ



క్రమంపై లోతైన అవగాహన సాధించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు అమిత్ భట్టాచార్య, తపతి తపస్విత భంజా మార్గదర్శకత్వంలో జరిగిన ఈ సందర్శన విద్యార్థులకు నిర్మాణ రంగంలో అవసరమైన ఖచ్చితత్వం, ప్రణాళిక, సాంకేతిక నైపుణ్యాలపై స్పష్టతను అందించిందని నిర్వాహకులు తెలిపారు.

# న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా పిపి లకు సన్మానం

**కరీంనగర్ టౌన్,డిసెంబర్4(తెలంగాణ పత్రిక)**



న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ రాజరాజేశ్వరి క్లబ్ కోర్టు భవనంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ శరత్ దాబ్, మల్యాల ప్రతాప్, ఝాన్సీ, వీరస్వామి ఏపీపీ ఎక్సైజ్ ర్లను ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి సీనియర్ లయన్ సభ్యులు రాళ్ల బండి శంకర ప్రసాద్ రెడ్డి, వేల్పుల బాలకృష్ణ రావు, బండ గోపాల్ రెడ్డి బొంగోని పరశురాం పాల్గొన్నారు.

# అల్లిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జమ్ముల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక

**తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 4**



దమ్మపేట మండలం, అల్లిపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్ళింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన జమ్ముల రమేష్ ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగిసే సరికి ఇతర అభ్యర్థులు వెనక్కి తీసుకోవడంతో జమ్ముల రమేష్ విజయం ఖరారైంది. గ్రామంలోని ప్రజలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు జమ్ముల రమేష్ కి అభినందనలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి, స్వచ్ఛ గ్రామం, తాగునీటి సౌకర్యాలు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానని రమేష్ తెలిపారు. అల్లిపల్లి పంచాయతీపై కాంగ్రెస్ జెండా ఎగరడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమౌతోంది.

# నూతనంగా నిర్మించిన పోలీస్ హౌసింగ్ క్వాటర్స్ క్వార్టర్స్ భవన సముదాయాలను డిజిపి శివధర్ రెడ్డి ప్రారంభించారు

**నిర్మల్ మండల్ రిపోర్టర్ డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక)**

నిర్మల్ మండలం ఎల్లంపల్లి గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన పోలీసు హౌసింగ్ క్వార్టర్స్ భవన సముదాయాలను డిజిపి శివధర్ రెడ్డి ప్రారంభించారు. దీంతోపాటు నూతనంగా నిర్మించనున్న క్యాంపు కార్యాలయానికి ఆయన భూమి పూజ చేశారు. నిర్మల్ కు చేరుకున్న డిజిపి శివధర్ రెడ్డికి పోలీసు ఉన్నతాధికారులు పుష్పగుచాలతో స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ



సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి నూతన భవనాలను ప్రారంభించి పరిశీలించారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తోపాటు ఐజి, కలెక్టర్ అభిలాష అభినవ్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పాశంమైలారం భూకుంభకోణంపై బీఆర్ఎస్ ఆందోళన ఉద్ధృతం

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చేరు మండలంలోని పాశంమైలారం పారిశ్రామిక వాడలో కోట్ల రూపాయల విలువైన భూములను కేవలం ముప్పై శాతం ధరకే అప్పగించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన %ఎ×యీూ% పాలసీపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం వెల్లువెత్తింది. మూతపడిన బీపీఎల్ పరిశ్రమ ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున చేరి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులతో పాటు పటాన్‌చేరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ సింధు ఆదర్శ్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, సోమిరెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, మేరాజ్ ఖాన్ తదితరులు పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంగుల కమలాకర్, హిల్ట్ పాలసీ దేశంలోనే కనీవినీ ఎరుగని స్కాం అని విమర్శించారు. పరిశ్రమల పేరుతో ప్రజల నుంచి సేకరించిన భూములను ఇప్పుడు మధ్యవర్తుల లాలూచీ కోసం అమ్మకానికి పెట్టే ప్రయత్నం జరుగుతోందని, ఈ పాలసీ అమల్లోకి వస్తే తెలంగాణలో పరిశ్రమలే నిలవలేని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. పాశంమైలారంలో ఎకరాకు 20 కోట్ల విలువ ఉన్న భూములను కేవలం 37 లక్షలకు అప్పగించేందుకు చూస్తున్న తీరును తీవ్రంగా తప్పుపట్టారు. నాడు పరిశ్రమల స్థాపన కోసం భూములు ఇచ్చిన రైతులకే అవి తిరిగి అప్పగించాల్సిన సమయంలో, వాటిని 30 శాతం విలువకు ఎవరికి ఎందుకు ఇస్తున్నారు అని ప్రశ్నించారు. భూములను ఓపెన్ ఆక్షన్‌కు పెడితే ఎకరాకు 40 నుంచి 50 కోట్లు వచ్చే అవకాశముందని, అలా వస్తే రాష్ట్రానికి భారీ ఆదాయం లభించి సంక్షేమ పథకాల కోసం వినియోగించుకునే వీలుండేదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, రేవంత్ ప్రభుత్వం ఎవరి కోణంలో చూసినా భూముల చుట్టూ తిరుగుతోందని, రెండు సంవత్సరాలుగా భూముల పందేరం పప్పు%-%బెల్లంలా సాగుతోందని విమర్శించారు. నాడు పరిశ్రమలు వస్తాయని సబ్సిడీపై భూములు ఇచ్చిన రైతులకు నేడు అన్యాయం జరుగుతోందని, రాష్ట్ర ఆస్తులను అప్పనంగా అప్పగిస్తూ అవినీతి వాటాల కోసం ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. భూముల



విలువను పరిశ్రమల పేరుతో తగ్గించి, అవి ఎవరికో మళ్లించేందుకు చేస్తున్న ప్రయత్నం ఏ విధంగానూ అంగీకారయోగ్యం కాదని మండిపడ్డారు. నాయకులు స్పష్టం చేస్తూ, తెలంగాణ భూములు ఎవరైనా కొల్లగొట్టాలనుకుంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి వచ్చిన వెంటనే హిల్ట్ పాలసీని రద్దు చేసి భూములను కాపాడతామని, పాశంమైలారం సహా అన్ని పారిశ్రామిక వాడల భూములను అమ్ముకునే విధంగా తీసుకున్న నిర్ణయాలను తిరస్కరిస్తామని ప్రకటించారు. పరిశ్రమల పేరుతో రైతుల నుంచి తీసుకున్న భూములు వారికే తిరిగి ఇవ్వడం లేదా సముచిత అభివృద్ధి హక్కులు కల్పించడం ప్రభుత్వ ధర్మం అని పేర్కొన్నారు.

# కొండగట్టు అంజన్న దర్శనం చేసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్

కొడిమ్యాల డిసెంబర్ 04 తెలంగాణ పత్రిక.

?జగిత్యాల జిల్లా,మల్యాల మండలం, కొండగట్టు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి బుధవారం ఉదయం కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొండగట్టు ఘటనపై స్పందన ?దర్శనం అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, "దిగువ కొండగట్టు ప్రాంతంలో జరిగిన దురదృష్టకర ఘటనపై కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వివరాలు అందజేశాం.ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు సానుకూలంగా స్పందించింది.తప్పకుండా బాధితులకు సహాయం చేస్తామని, అండగా ఉంటామని" ఆయన పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మంత్రి లక్ష్మణ్ ఫైర్ అలాగే, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను మంత్రి లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు."కోనసీమలో కొబ్బరి తోటలపైనా, పచ్చదనంపైనా తెలంగాణ ప్రజల కన్ను పడిందని చెప్పడం... తెలంగాణ ప్రజల మనోభావాల్ని దెబ్బతీసే



వ్యాఖ్య. పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని మంత్రి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

-పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల క్రీడా పోటీలు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో పటాన్చెరు ప్రైవేట్ రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రైవేట్ పాఠశాలల క్రీడా పోటీలను ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందిస్తే మానసిక వికాసం, శారీరక ధారుడ్యం లభిస్తుందని తెలిపారు. ర్యాంకుల మాయలో పడి క్రీడలను నిర్లక్ష్యం చేయవద్దని పాఠశాల యాజమాన్యాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందించడంతో పాటు.. ఆధునిక వసతులతో స్టేడియాలు అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,



%ు=ూహీూ% రాష్ట్ర కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు సాయి తేజ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఎస్పై మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం





- అవసరమున్న ప్రతి డివిజన్ లలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు.
- నాణ్యత ప్రమాణాలు పాటించక పోతే చర్యలు తప్పవు.
-అభివృద్ధి పనులను అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలి..
- 4వ&9వ డివిజన్ లలో రూ.1.20 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 4

అవసరమున్న ప్రతి డివిజన్ లలో పార్టీలకు అతీతంగా చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 4 వ డివిజన్ అక్షర కాలనీ, యాదవ నగర్ మరియు 9 డివిజన్ గణేష్ నగర్ లలో సూమరు రూ.1.20 కోట్లతో సీసీ రోడ్డు,సీసీ డ్రైన్ లు మరియు పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా వార్డులలో స్థానిక ప్రజలతో కలిస్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించిన సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ని సత్కరించికుని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం ప్రతి పనిని త్వరగతిన పూర్తిచేసేలా అధికార యంత్రంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి డివిజన్లలో అభివృద్ధి పర్యటనలు చేస్తున్న క్రమంలో ప్రజలనుంచి విశేష ఆదరణ కనిపిస్తుందని అన్నారు. ఇటీవలే జరిగిన కౌన్సిల్‌లో సుమారు 30 కోట్ల ప్రతిపాదనలు చేశానని, GWMC పరిధిలో గతంలోకంటే మెరుగైన సౌకర్యాలు,సంక్షేమాలు, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. వచ్చే నెలలోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు మొదలుకానున్నాయని వెల్లడించారు. UDC పనులలో కొత్త సీసీ రోడ్లకు సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది చివరకి నియోజవకర్గ పరిధిలో ప్రధాన, అత్యవసర రోడ్లు, డ్రైన్ ల నిర్మాణాలు పూర్తి అవుతాయని హామీ ఇచ్చారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాల విషంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అధికారులు సైతం జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో వెళ్లి పర్యటనలు చేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల్లో తేడావస్తే అధికారులు, సంబధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎస్ టి టీం వాహనాలు తనిఖీ

భిక్కనూరు, డిసెంబర్ 04 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద గురువారం ఉదయం 10 గంటలకు ఎఫ్ ఎస్ టి టీం బృందాలు వాహనాలు తనిఖీలు చేస్తుండగా జంగంపల్లి రైస్ మిల్ లో పనిచేస్తున్నటువంటి కూలీలు బీహార్ కూలీలు, బైక్ పైన తీసుకుపోతున్న లిక్కర్ ను పట్టుకోవడం జరిగింది అందులో 51 క్వార్టర్లు ఒక హాఫ్ బాటిల్ ఉన్నది, వాటి విలువ ? 6170 రూపాయల విలువ కలదు అని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య తెలిపారు, ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామాంజనేయులు పట్టుకొని పంచనామా చేసి పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది అని తెలియజేశారు.

# ఏకగ్రీవంలో వెంకటాపూర్ తండా గ్రామపంచాయతీ

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 03



కల్వకుర్తి మండలం వెంకటాపూర్ తండాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎస్టీ మహిళ రిజర్వుడు అయింది, తండాలోని ప్రజలందరూ కలిసి పెద్దల సమక్షంలో ఏకగ్రీవానికి ముగ్గు చూపడం జరిగింది గత ఎన్నికల్లో కూడా వెంకటాపూర్ తండాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సర్పంచ్ గా ఇస్లావత్ లక్ష్మీ శంకర్ నాయక్ ,ఉప సర్పంచ్ గా ఇస్లావత్ శాంతి శంకర్ నాయక్, వార్డు సభ్యులు మంజుల,శ్రీను,శాంతి, శ్రీను,నీలమ్మ, మంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచనతో ఏకగ్రీవానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఎమ్మెల్యే సహకారంతో తాండ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు శంకర్ నాయక్ ఉన్నారు.

## కుటుంబ సమేతంగా గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక



ఎమ్మెల్సీ అంజిరెడ్డి కుటుంబ సమేతంగా ఇవాళ లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి గారితో పాటు కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను స్వయంగా ఆదరాభిమానాలతో ఆహ్వానించిన గవర్నర్, వారితో సౌహార్దపూర్వకంగా మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారు గవర్నర్‌కు పూల బొకే అందించి ఘనంగా సన్మానించారు. ఇటీవల ఎమ్మెల్సీ అంజిరెడ్డి కుమారుడి వివాహం జరిగిన సందర్భంగా, వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేకపోయిన గవర్నర్, ఇప్పుడు స్వయంగా నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ మర్యాదపూర్వక భేటీ సంతోషంగా సాగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గవర్నర్ గారి ఆశీస్సులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి ధ్యేయం ప్రజాలే సేవా లక్ష్యం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 4.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి శ్రీ రాపోలు సహజ మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదించాలని గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా నడుచుకుంటానని ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రతి సమస్య తీర్చే విధంగా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేపిస్తానని గ్రామ ప్రజలు ప్రలోభాలకు ఆకర్షితులు కావద్దని మీడియా ద్వారా గ్రామ ప్రజలను కోరినారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి

- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎలిమినేటి సత్యనారాయణ.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 4.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామ ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదించి గెలిపించాలని గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజలను కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి ఎలిమినేటి సత్యనారాయణ మీడియా ద్వారా కోరినారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ఎమ్మెల్యేని కలిసిన అరూరు గ్రామం కాంగ్రెస్ నాయకులు.

**– మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి సమక్షంలో**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 4.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామపంచాయతీ సర్పంచి వార్డు మెంబర్లు కు కాంగ్రెస్ కండువతో సన్మానించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టె డి జనార్దన్ రెడ్డి ,, సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, సర్పంచ్ అభ్యర్థులు , పోలేపాక చంద్రయ్య, పోలేపాక చెమ్మయ్య, పోలేపాక సురేందర్, సుక్క రామచంద్రం, వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మాజీ సర్పంచులు జినుకల దానయ్య, తుమ్మల నరసింహారెడ్డి, చిట్టె డి రామచంద్రారెడ్డి మాజీ ఎంపీటీసీ బైకాని ముత్యాలు, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, ఆవుల సత్యనారాయణ పెద్దిటి రంగారెడ్డి,, కల్లెం బాల శంకర్, వెలిమినేటి సంతోష్ కుమార్, కొయ్యగూర మధు, మీసాల మత్స్యగిరి జినుకల అశోక్, సుంకి ఆనంద్, ఓరుగంటి సాయినాథ్, తుమ్మల వేణు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగంలను సస్పెండ్ చేయాలి



చిలుకూరు డిసెంబర్ 04:( తెలంగాణ పత్రిక )

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని గురువారం చిలుకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహల ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది,ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగలు మాట్లాడుతూ, కర్ల రాజేష్ పై ఏ ఫిర్యాదు లేకుండా ఆకారణంగా నాలుగవ తారీఖున అదుపులోకి తీసుకొని ఎనిమిదో తారీకు వరకు ఉదయం చిలుకూరు స్టేషన్ రాత్రి కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఇల్లీగల్ కస్టడీలో తనపై పిటిషన్ లేకుండా ఉంచి చిత్రహింసలకు గురి చేసిన చావుకు కారణమైన చిలుకూరు ఎస్సై,కోదాడ రూరల్ సిఐ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని సర్వీసు నుండి రిమూవ్ చేసి వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ తరపున డిమాండ్ చేశారు,ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల తరపున వేలాదిమందితో ఈనెల 10 న జరిగే కర్ల రాజేష్ సంతాప సభ, ర్యాలీకి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నారని తెలిపారు,ఈ కార్యక్రమంలో, ఎంఎస్ పి మండల అధికార ప్రతినిధి మల్లేపంగు ఉపేందర్ మాదిగ,మైనార్టీ నాయకులు షేక్ మౌలానా,వడ్డేపల్లి రామకృష్ణ,కందుకూరి యల్లయ్య, వడ్డేపల్లి వీరబాబు, కందుకూరి సైదులు, కందుకూరి శివాజీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి.

**– గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాసం పెల్లి తిరుమలేష్.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 4.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామ ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదించి గెలిపించాలని గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటానని మీడియా ద్వారా గ్రామ సర్పంచి అభ్యర్థి మాసంపల్లి తిరుమలేష్ మాట్లాడినారు.

## ఏకగ్రీవ పంచాయతీలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**–జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ**

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

జిల్లాలో చాలా చోట్ల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారని అందుకు సహకరించిన అందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎంతో ఆకర్షితులవుతున్నారని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలు, గృహ జ్యోతి, మహాలక్ష్మి, ఇద్దరమ్మ చీర పంపిణీ వంటి కార్యక్రమాలను ఇవన్నీ నేడు అభివృద్ధి కి చిరునామా గా ఉన్నాయని, గత ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు జారీ చేసిన దాఖలాలు లేవని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులుగా ఉన్నా ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క తనకున్న శక్తీ సామర్ధ్యాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలు ఇంకా అభివృద్ధి చెందాలంటే బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే సాధ్య పడుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.పోలింగ్ విషయాల్లో, శాంతి భద్రతా విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే మండల కాంగ్రెస్ అధ్యక్షులకు,శాసనసభ సభ్యులకు, మంత్రి వర్యులకు విషయం తెలియజేరాగలరు,అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం 9133140013 ను సంప్రదించాలని



పత్రికాముఖంగా కోరారు.

## డిసెంబర్ 9 లోపు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

వేములవాడ, డిసెంబర్,04, తెలంగాణ పత్రిక.

వేములవాడ నందు తెలంగాణ ఉద్యమ కారుల ఉద్యమ కళాకారులఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ఉద్యమ కళాకారులను గుర్తించటానికి డిసెంబర్ 9 తేదీ లోపు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయుట కొరకు ప్రకటన జారీ చేయగలరని ఉద్యమ కారుల కళాకారుల పక్షాన ప్రజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము అలాగే తేదీ : 7 - 12 - 2025 ఆదివారం రోజున 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాదులోని ఆల్వాల్ చౌరస్తా జయశంకర్ సార్ ప్రాంగణం నందు ఒకరోజు శాంతియుత దీక్ష కార్యక్రమం జరుగును ఉద్యమకారులు కళాకారులు పాల్గొని విజయవంతం చేయగలరని తెలియజేస్తున్నాము తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్రలో వివిధ జిల్లాల నుండి ఉద్యమకారులు కళాకారులు హాజరై విజయవంతం చేసినవారందరికీ



పాల్గొన్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలను ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు తెలియజేశారు.

## ప్రచారం లో దూసుకుపోతున్న నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత

**–నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించండి**

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం తో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ కలిసి తనకు ఓటేసి గెలిపించాలని అభ్యర్దించారు.మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ కి నిధులు తీసుకొచ్చి నేలకొండపల్లి ని అభివృద్ధి చేస్తానని ఓటర్లకు వివరించారు.ఉన్నత విద్యను అభ్యసించి రాజకీయాల్లో కి వచ్చింది ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో నే అని ఆమె అన్నారు.గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని ఆమె ఓటర్లను కోరారు.



## ఎక్లాస్ పూర్ లో 8 వార్డ్ మెంబర్లు ఏకిగ్రీవం

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 4



కోటగిరి మండలంలోని ఏక్లాస్ పూర్ గ్రామపంచాయతీలో 8 మంది వార్డు మెంబర్ లను ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలంగాణ పత్రిక ప్రతినిధితో తెలిపారు. వార్డు వారిగా మెంబర్ల పేర్లు 1వ. వార్డు ఎస్.కే. హైమద్, 2వ. వార్డు బండారి మమత,3వ.వార్డు ఎన్. సుజాత, 4వ. వార్డు ఎన్. మధుకర్, 5వ. వార్డు ఎన్. ఉమ, 6వ. వార్డు పి. లక్ష్మణ్, 7వ. వార్డు వై. రాజయ్య, 8వ. వార్డు యం. శ్రీకాంత్ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు ఈ సందర్భంగా నిరడి మధుకర్ మాట్లాడుతూ...... ఎక్లాస్ పూర్ గ్రామ పెద్దలకు గ్రామస్తులకు ఓటర్లకు వార్డు మెంబర్ లందరినీ ఏకిగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎల్లవేళలా గ్రామంలో ఉంటూ వార్డుల వారీగా సమస్యలను పరిష్కరిస్తూ కాలనీలను అభివృద్ధి పరచుటకు తోడ్పడుతామన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి చోరువతో నిధులను మంజూరు చేసుకుంటూ కాలనీలకు అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. వార్డుల మెంబర్ల తరపున గ్రామ పెద్దలకు గ్రామస్తులకు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ముద్దాపురం గ్రామ సర్పంచ్ గా ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరిన స్వతంత్ర అభ్యర్థి

**–సూది అనూష రాజశేఖర్ రెడ్డి.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 4.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ముద్దాపురం గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా సూది అనుష రాజశేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు మీడియాతో మాట్లాడుతూ గ్రామ సర్పంచి గా అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరినారు గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటారని గ్రామ సమస్య ఏదైనా పరిష్కారం చేస్తామని గ్రామ ప్రజలు ఓటు వేసి గెలిపించాలని మీడియా ద్వారా గ్రామ ప్రజలను కోరినారు.

## జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణకు కాంస్య పతకం బోర్డు ప్రైజ్ విభాగంలో ఆయుష్ యాదవ్‌కు గౌరవం

కొడిమ్యాల డిసెంబర్ 4. తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 69వ ఎస్‌జిఎఫ్ జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణకు గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర జట్టు క్రీడాకారుడు ఆయుష్ యాదవ్ బోర్డు ప్రైజ్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకాన్ని సాధించినట్లు రాష్ట్ర జట్టు మేనేజర్ బూట్ల రాజామల్లయ్య గురువారం తెలిపారు.ఈ పోటీలు తొలిసారిగా త్రిపుర రాజధాని అగర్తలలో నవంబర్ 27 నుండి 30 వరకు నిర్వహించారు.తెలంగాణ తరపున బాలుర విభాగంలో సంతోష్, ఆయుష్ యాదవ్, రిత్విక్, సంకల్ప రిత్విక్, వెంకట్రామన్, బాలికల విభాగంలో గౌరికా శివానంద్, సాధన, ఇందిర, అపూర్వ మిత్ర, రష్మీ ం మొత్తం 10 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరికి వి.మట్టయ్య కోచ్‌గా, రాజమల్లయ్య మేనేజర్‌గా వ్యవహరించారు.పోటీల్లో తెలంగాణ ప్రదర్శన.మొదటి రౌండ్ బాలురు ఉత్తర్‌ప్రదేశ్‌పై 3-1, బాలికలు ఒడిషాపై 4-0తో విజయం.రెండో రౌండ్ బాలురు మహారాష్ట్రపై 1-3తో ఓటమి బాలికలు కేవీఎల్‌పై 2-2తో డ్రా మూడో రౌండ్ ఐబీఎస్ఎస్ఓపై బాలురకు




2.5%-%1.5తో విజయంబీ బాలికలు సిఐఎస్సిపై 1-3.నాల్గవ రౌండ్ బాలురు ఐపిఎస్సిపై 2-2 బాలికలు విద్యా భారతిపై 2.5%-%1.5తో గెలుపు.ఐదో రౌండ్ బాలురు ఢిల్లీపై 2-2బీ బాలికలు వెస్ట్ బెంగాల్‌పై 1-3.ఆరవ రౌండ్ బాలురు కేరళపై 1.5%-%2.5తో ఓటమిబీ బాలికలు ఛత్తీస్‌గఢ్‌పై 3-1తో విజయం.బాలురు మొత్తం 6 పాయింట్లు, బాలికలు 7 పాయింట్లు సాధించారు. ఓవరాల్ ఫలితాల్లో బాలురు 16వ స్థానం, బాలికలు 12వ స్థానం దక్కించుకున్నారు.ఆయుష్ యాదవ్‌కు కాంస్య పతకం.బాలుర విభాగంలో ఐదు బోర్డులు ఆడిన ఆయుష్ యాదవ్ నాలుగు బోర్డుల్లో విజయం సాధించి మెరుగైన ప్రదర్శన కనబరిచాడు.



అతని ప్రతిభను గుర్తించిన చీఫ్ ఆర్బిటర్ ప్రణబ్ కుమార్ ముఖర్జీ బోర్డు ప్రైజ్ కాంస్య పతకాన్ని ప్రదానం చేశారు.ఆయుష్ విజయంపై కోచ్ మట్టయ్య, మేనేజర్ రాజామల్లయ్య సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఎస్‌జిఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఏ. ఉషారాణి, జగిత్యాల డీఈవో కే. రాము, ఎస్‌జిఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి చక్రధర్ రావు ఆయుష్‌కు అభినందనలు తెలిపారు.

# ఏకగ్రీవ వేలం “పంచాయితీ” లు

**-నిజామాబాద్ జిల్లాలో అసలేం జరుగుతోంది**
**-కేస్ స్టడీ**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజక వర్గం నందిపేట మండలం వెల్మల్ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేయకుండా తనను గ్రామాభివృద్ధి కమిటీ అడ్డుకుంటోందని ఆరోపిస్తూ బోగ రాములు అనే వ్యక్తి ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్నాన్ మాల్వియాకు ఫిర్యాదు చేశారు. తమ గ్రామ సర్పంచ్ పదవి ఓపెన్ కేటగిరీ జనరల్ వచ్చిందన్నారు. వీడీసీతో పాటు ఇతర కుల సంఘాల వారు సర్పంచ్ పదవికి ఒక్కరు మాత్రమే నామినేషన్ వేయాలంటూ తీర్మానం చేశారన్నారు. తాను పోటీలో నిలబడితే తనను బలపర్చిన గ్రామస్తులకు భారీగా జరిమానా విధిస్తామంటున్నారని, డబ్బులు ముట్టజెప్పితే అవకాశం కల్పిస్తామని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ తనను భయాందోళనలకు గురి చేస్తున్నారని, విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని రాములు కోరాడు.. నిజామాబాద్ జిల్లాలో ఏకగ్రీవం మాటున ఏం జరుగుతుందో అర్థం చేసుకోవడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు.. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో నిజామాబాద్ కామారెడ్డి రెండు జిల్లాలలోని మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు పూర్తి కాకముందే ఏకగ్రీవ పంచాయితీలు బట్ట బయలయ్యాయి.. నిజామాబాద్ జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తొలి విడత బోధన్ డివిజన్ పరిధిలోని 184 గ్రామాల సర్పంచ్ లు, 1642 వార్డు స్థానాలకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయ్యే సరికి డివిజన్ లో 29 పంచాయతీల సర్పంచ్ లు ఒక్కరే బరిలో నిలవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు అధికారులు ప్రకటించారు.. చాలా గ్రామాలు తండాల్లో సైతం వేలం పాటల ద్వారా లక్షల రూపాయలకు సర్పంచ్ స్థానాలు దక్కించుకున్నారు.. కొన్ని చోట్ల గ్రామ పెద్దలు మరికొన్ని చోట్ల గ్రామాభివృద్ధి కమిటీలు వేలం పాటలు నిర్వహించి డబ్బులకు సర్పంచ్ స్థానాలు కట్టబెట్టారు.. ఒకే నామినేషన్ పడేలా చూశారు.. ఇంకేముంది ఏకగ్రీవం అయినట్టు అధికారులు ప్రకటించేలా చేశారు.. చాలా చోట్ల ఇదే తంతు.. రాజ్యాంగం కల్పించిన హక్కును ధనవంతులు డబ్బులు ఎర వేసి హరిస్తున్నారు.. ఓటుకు నోటును ఆశ చూపి కొందరు ఓట్లు దండుకుంటుంటే మరికొందరు ఏకంగా లక్షల్లో డబ్బులు కుమ్మరించి గ్రామాన్నే కొనేస్తున్నారు. రాజ్యాంగపరంగా కలిగిన హక్కులను కాపాడాల్సిన అధికారులు అన్నీ తెలిసిన చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు నాయకుల అనధికారికా ఆదేశాలతో అధికారులు తమకేందుకులే అని పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పంచాయతీ సర్పంచులకు వేలంపాట నిర్వహిస్తున్నారని కోడై కూస్తున్నా అధికారులు ప్రకటనలకు పరిమితం అవుతున్నారు తప్పితే చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే విమర్శలున్నాయి.. కనీసం అటువైపు కన్నీటి కూడా చూడడం లేదు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలు చేశామంటున్న గ్రామపంచాయతీలు అనేకం వేలంపాటల ద్వారానే జరిగాయనేది బహిరంగ రహస్యం.. ఓ మండలంలో 23 గ్రామ



పంచాయతీలకు గాను 10 గ్రామపంచాయతీలు వేలం పాటలో ఏకగ్రీవమయ్యాయని చెబుతున్నారు.. ఓ చోట 4 లక్షలు, మరోచోట 4 లక్షలు,10 లక్షలు నుంచి 21, 50 లక్షల వరకూ వేలంపాటలలో సర్పంచ్ పదవులని దక్కించుకున్నారు... ఉప సర్పంచ్ పదవులు కూడా డబ్బులు పోసి కొనుక్కున్నారు.. రెండో మూడో విడతల్లో కూడా అనేక గ్రామ పంచాయితీలు ఇదే బాటలో వెళ్తున్నాయని సమాచారం.. ఇదే జరిగితే ఏక నామినేషన్ ఏకగ్రీవ పంచాయితీల్లో భవిష్యత్ లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయో అర్థం చేసుకోవచ్చు.. అభివృద్ధి ఉంటుందా.. పనులు జరుగుతాయా లేక డబ్బులు పెట్టి తెచ్చుకున్న పదవి కాబట్టి ఆ ధ్యాసతో అభివృద్ధి ముందుకు సాగుతుందా అనేది ఆలోచించాల్సిన విషయం.. ఇక నుంచైనా అధికారులు ప్రజా ప్రతినిధులు వేలం పంచాయితీలు పెట్టుకోవద్దని అలాంటి అరాచకాలను అడ్డుకొని నిజమైన ఏకగ్రీవాలకు అంటే గ్రామస్తులు అంతా కలిసి తీర్మానం చేసుకున్న వాటినే గుర్తించేలా చేసి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జనాలు కోరుతున్నారు...

## వ్యయ పరిశీలకుల తనిఖీకి అభ్యర్థులు/వారి ప్రతినిధులు ప్రచార ఖర్చుల పూర్తి రికార్డులతో హాజరు కావాలి

**-జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్**

సంగారెడ్డి, డిసెంబర్ 04(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసా నమోదు చేయాలనీ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు పూర్తి ఖర్చుల రికార్డులతో వ్యయ పరిశీలకుల పరిశీలనకు మూడుసార్లు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. రెండవ విడత ఎన్నికలు జరగనున్న అందోల్, చౌటకూర్, పుల్కల్, వట్పల్లి, రాయికోడ్, ఝరాసంగం, జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, మునిపల్లి మండలాలకు సంబంధించి డిసెంబర్ 8 న మొదటి విడత, డిసెంబర్ 10న రెండవ విడత, డిసెంబర్ 12న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో మూడవ విడత ఎన్నికలు జరగనున్న కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాలకు సంబంధించి డిసెంబర్ 11 న మొదటి విడత, 13న రెండవ విడత, 15న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఆయా తేదీలలో సంబంధిత మండల పరిషత్ అధికారి కార్యాలయంలో ఉదయం 10 నుండి 5 గంటల మధ్య ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలనకు హాజరుకాని అభ్యర్థికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. నోటీసులకు సరియైన సంజాయిషీ లేనట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు, సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. 2011 జనాభా లెక్కల మేరకు 5 వేలకు పైగా జనాభా గల గ్రామపంచాయతీ లలో సర్పంచి అభ్యర్థి గరిష్ట వ్యయ పరిమితి రెండు లక్షల 50 వేలు కాగా, వార్డు మెంబర్లకు 50 వేల వ్యయ పరిమితి గలదని , 5 వేల లోపు జనాభా గల గ్రామపంచాయతీలకు సర్పంచ్




అభ్యర్థికి గరిష్ట వ్యయపరిమితి 1.5 లక్షలు, వార్డ్ మెంబర్ కు 30 వేలు అని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఉపయోగించే వాహనాలకు స్థానిక తహసిల్దార్ దగ్గర అనుమతి పొందాలని , అనుమతి లేకుండా వినియోగించి నట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికలలో ఖర్చు చేసే ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసాను తమ ఖర్చుల ఖాతాలో చూపించాలని ఆయన సూచించారు.

# సర్పంచ్ అభ్యర్థిగా ఒక యువ మహిళ మల్లవరపు నిహారిక

**-జాడి జమాల్పూర్. గ్రామం నుండి బీఎస్సీ అగ్రికల్చర్ ఎంబీఏ విద్యార్థి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ**

తెలంగాణ పత్రిక బోధన్. డిసెంబర్. 4.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని జాడి జమాల్పూర్ కు చెందిన ఒక యువ మహిళ మల్లవరపు శౌరి నిహారిక సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్నారు జాడి జమాల్పూర్ గ్రామ అభివృద్ధి కోసం బీఎస్సీ అగ్రికల్చర్ ఎంబీఏ చదువుతున్న విద్యార్థి మ ల్లవరపు శౌరి ని హారిక. ప్రచారంలో మొదటి రోజు కావున తనకు ప్రభుత్వం ఏదైతే ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తుందో ఆ యొక్క గుర్తుప్రజలకు చూపిస్తూ నన్ను గెలిపించండి అంటూ ప్రచారం ఓటర్లు గెలిస్తే గ్రామానికి ఏమి అభివృద్ధి చేస్తావని అడిగితే డ్రైనేజ్ రైతులు పడుతున్న కష్టం లిఫ్ట్ ఇరిగేషన్ 1000. ఎకరాలకు కొత్తగా మంజూరు చేయిస్తాను చెరువుల కింద నీరు అలాగే ఐకెపి సంఘాలకు సంబంధించిన ఏదైతే ఎస్సీలకు ఎస్సీ కమ్యూనిటీ రెండు హాల్స్ నిర్మించి ఇస్తాను. గ్రామంలో శాంతిభద్రతల ను కలుపుకొని పోవటం నేను గెలిచిన అనంతరం డ్రైనేజీ స్మశాన వాటికలో పనులు ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తిగా చేయిస్తాను గతంలో మహాలక్ష్మి మందిరం నాలుగు లక్షల తో నిర్మించి ఇవ్వడం జరిగింది పంటలు పండించే రైతులు పడుతున కష్టాన్ని తమ గ్రామం ప్రజలకు రైతులకు వెన్నంటే ఉండి తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటాన ని ఏదైతే కొత్తగా ఏర్పడిన సాలురా మండలంలో జాడి జమాల్పూర్ ఉందో నా యొక్క గ్రామం అభివృద్ధి చేసుకోవడంలో నేను ముందంజలో ఉంటాను నాలాంటి యువత ముందుకు రావడం నా లాంటి వారిని గెలిపిస్తే చాలా గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆమె మాట్లాడడం జరిగింది నేను పుట్టి పెరిగిన గ్రామం మరియు నా కన్న తల్లిదండ్రులు యొక్క కల నెరవేరుస్తాను గ్రామ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటాను



## కాలభైరవ ఆలయంలో అష్టోత్తర (108)శత చండీ భైరవ హవన సంకల్పిత కార్యక్రమం సాఫల్యము

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక

చండీ భైరవసకులు కోట ఉషారాణి బాలకృష్ణ రావు ఆధ్వర్యంలో ఉప్పల్ భగయత్ నందు స్వయంగా వెలిసిన కాలభైరవ ఆలయంలో భైరవ ఆశిశులతో అష్టోత్తర శత (108) చండీభైరవ హవన సంకల్పిత కార్యక్రమం డిసెంబర్ 5 -2025 నాడు సాఫల్యం కావుచ్చుచున్నది నవంబర్-2024 లో కోట ఉషరాణి బాలకృష్ణ రావు అద్యయన చండీభైరవ మిత్రమండలి చే బహుళ అష్టమి నాడు ప్రారంభించబడింది.నెలకి రెండు హవనం లు గా ప్రారంభించిన కార్యక్రమం నెలలో పది హవనం నిర్వహించుకుంటూ సంవత్సరం కాలం లో అష్టోత్తర శత (108) శుక్రవారం డిసెంబర్ 5వ రోజు జరుపుతున్నాము భైరవ అనుగ్రహం తో క్లిష్టమైన గణపతి గురుదేవ నాగసూక్త సిదకుంజిక చండీనవఅవర్ణ అష్టభైరవ భైరవ పశుపత





సంపుటిత రుద్రహవనం నిర్విగ్రహంగా నిర్వహిస్తామని సాయంత్రం (5గంటలకు)స్వామి వారికి పంచమకారాలతో హవనం- విశేషమైన బలిప్రకరణ ఉంటుందని శ్రద్ధతో భక్తితో అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో



చండీ భైరవ మిత్రమండలి కొలను చంద్రశేఖర్ ఆజాద్ రావుల రాజు నవీన్ హరీష్ బి మహేందర్ యాదవ్ అచ్యుత్ కాలభైరవ స్వామి ఆలయ ఆలయ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు

## సూరారం గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించి గెలిపించండి- మగ్దూం పటేల్

సదాశివపేట, నవంబర్ 4, (తెలంగాణ పత్రిక )



సదాశివపేట మండల పరిధిలోగల సూరారం గ్రామానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మగ్దూం పటేల్, వారి తోటి వార్డు సభ్యులతో గురువారం గడప గడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది.సర్పంచ్ అభ్యర్థి మగ్దూం పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, అలాగే రెండు లక్షల రైతు రుణమాఫీ లాంటి పథకాలను అమలు చేస్తూ ప్రజలకు నిత్యం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ప్రచారంలో భాగంగా శ్రావణ్ గౌడ్,రమేష్, అసిఫ్ పాషా, మచ్చేందర్,బి.శివనిల,లక్ష్మయ్య, హాజీ,మోయిజ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

**-గుర్నాథ్ పెల్లి గ్రామ టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఆవుల నరసింహ.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 4..



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గురునాథ్ పెల్లి గ్రామ ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదించి గెలిపించాలని గ్రామాభివృద్ధికి పాడుతానని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని గ్రామ టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఆవుల నరసింహ మాట్లాడుతూ ఓటర్లను కోరినారు ఆయన వెంటవార్డు నెంబర్లు అభ్యర్థులు కూడా ఉన్నారు.

## దత్త జయంతిలో పాల్గొన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక



దత్త జయంతిని పురస్కరించుకొని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో గల శ్రీ గురు దత్తాత్రేయ స్వామి దేవాలయం లో నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవా సంఘం లోగో, వెబ్సైట్‌ను ఆవిష్కరించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి

కూకట్‌పల్లి డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక)




తాడేపల్లిలో వైయస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్లు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ సేవా సంఘం లోగో, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సేవా సంఘం సభ్యులు రామచంద్రరెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటస్వామిరెడ్డి, ఎస్.గోపాల్, రాంభూపాల్ రెడ్డి, గంగిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కేఆర్ఈ రాయల్, పల్లా రంగారెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రసాద్ ప్రభృతులు పాల్గొని జగన్మోహన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఏ సమస్య వచ్చిన ఒక్క కార్యకర్త కూడా ఇబ్బంది పడకుండా చూడాలని ఈ సందర్భంగా మల్లు సురేందర్ రెడ్డికి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు. ఏ చిన్న కేసు ఉన్నా లీగల్ టీం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకి వైఎస్ఆర్ సీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## పోతిరెడ్డిపల్లిలో స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ గా నామినేషన్ వేసిన నాగిళ్ల పైడి..



వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 4 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచిగా యువ నాయకుడు నాగిళ్ల పైడి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియ భాగంగా గురువారం నాగిళ్ల పైడి సర్పంచ్ పదవికి బరిలో నిలిచేందుకు తన పత్రాలు దాఖాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని పలు కార్యక్రమాలు అభివృద్ధి చేసేందుకు ఎలాంటి సమస్య అయినా నా సమస్యగా ముందుకు వెళ్లి నెరవేరుస్తానని నేను హామీ ఇస్తున్నాను రాబోయే రోజుల్లో అభివృద్ధికి అంకితమవుతాయని తెలిపారు. గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపోవడమే తన ముఖ్యద్యేయమన్నారు.. ఈ కార్యక్రమంలో బలపరిచిన వారు మునిగాల కొమురయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచ్ కు మార్కెట్ డైరెక్టర్ చిరు , శ్రీకాంత్ గౌడ్ సన్మానం

సదాశివపేట, నవంబర్ 4, (తెలంగాణ పత్రిక )



సదాశివపేట మండలంలోని మిలగిరి పేట గ్రామపంచాయతీ లో సర్పంచుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎండి షాబుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్ కలిసి మెలిగిరి పేట సర్పంచ్ షాబుద్దీన్ ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని సర్పంచును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారానే తెలిసిపోతుందన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో గ్రామాభివృద్ధి చేసుకోవచ్చని ఏకగ్రీవంగా ఎన్నుకున్న షాబుద్దీన్ కు చిరు సూచించారు.

## బిజెపిలో చేరిన పలువురు గన్ముకుల గ్రామస్తులు

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 4 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం గన్ముకుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా చేరికలు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో పదిమంది వార్డు నంబర్లతో సహా పార్టీలో జెన్ అయ్యారు. కేంద్రం అభివృద్ధి చేసే విధానం గ్రామాల అభివృద్ధి కావాలంటే బిజెపితోనే సాధ్యమైతదని భావించి,స్థానిక పార్లమెంటు సభ్యుడు కేంద్రం సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి జరుగుతుందని, గ్రామాల సేవే లక్ష్యంగా గాజుల సంపత్, పాకాల రవీందర్ రెడ్డి, గాజుల అశోక్, చంద్రయ్య, విజయ్ కోమల్ రెడ్డి లు బిజెపి పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలోబీజేపీ మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నరసింహరాజు, రామిడి ఆదిరెడ్డి,ముత్యాల రవీందర్ సదానందం,హరీష్,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కవ్వ గూడ గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించి గెలిపించండి.

-సుజాత రమేష్ యాదవ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి, రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 4,(తెలంగాణ పత్రిక )



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోగల కావ్వగూడ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా సుజాత రమేష్ యాదవ్ , వారి తోటి వార్డు సభ్యులతో గురువారం గడప గడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది.సర్పంచ్ అభ్యర్థి సుజాత రమేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, అలాగే రెండు లక్షల రైతు రుణమాఫీ లాంటి పథకాలను అమలు చేస్తూ ప్రజలకు నిత్యం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ప్రచారంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నకిలీ ఉద్యోగాల పేరుతో థాయ్ లాండ్ మయన్మార్ ప్రాంతాల్లో మోసం

-అమాయకులతో సైబర్ నేరాలు చేయిస్తున్న ముఠాపై కఠిన చర్యలు చేపట్టండి

-పార్లమెంట్ లో లేవనెత్తిన నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, తెలంగాణ పత్రిక



యువతను నకిలీ ఉద్యోగాల పేరుతో విదేశాలకు తరలించి, సైబర్ నేర గ్యాంగ్‌లకు బందీలుగా మార్చుతున్న అత్యంత తీవ్రమైన సమస్యపై నిజామాబాద్ బీజేపీ ఎంపీ పార్లమెంట్ లో గురువారం అత్యవసరంగా లేవనెత్తారు. తెలుగు రాష్ట్రాల నుండి ముఖ్యంగా యువతను థాయ్‌లాండ్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి, ఏజెంట్లు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని, అక్కడికి చేరిన వెంటనే వారి పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకుని, మయన్మార్‌లోని మయావడ్డి వంటి తిరుగుబాటు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న సైబర్ నేర శిబిరాలకు విక్రయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బాధితులకు తీవ్రమైన హింస, ఆహారం ఇవ్వకపోవడం, చీకటి గదుల్లో నిర్బంధం వంటి దారుణాలు ఎదురవుతున్నాయని కుటుంబాలు తమకు సమాచారం అందించాయని చెప్పారు. ఈ నేరాలకు స్థానిక మిలీషియా సైన్యంలో కొందరు లంచాలు తీసుకుని సహకరిస్తున్నందున రక్షణ చర్యలు మరింత కష్టతరం అవుతున్నాయని అర్వింద్ ధర్మపురి ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు యువకులు కూడా ఈ ముఠాకు బలి అయ్యి ప్రస్తుతం అక్కడే చిక్కుకుపోయి ఉన్నారని చెప్పారు. ఈ పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి, చిక్కుకున్న భారతీయులను రక్షించి, తిరిగి స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టాలనిబీ ముఖ్యంగా వెనుకబడ్డ జిల్లాల్లో విదేశీ ఉద్యోగ మోసాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనిబీ ఈ నేరాలకు సహకరిస్తున్న భారతీయ ఏజెంట్లు, రిక్రూటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు..

# రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 4



గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మర్రి చెన్నారెడ్డి,కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని,ఆర్థిక శాఖ తో పాటు రోడ్లు భవనాలు,రవాణ శాఖ మంత్రిగా,హౌసింగ్ శాఖ మంత్రిగా,విద్యుత్ శాఖ మంత్రిగా, హోమ్ మినిస్టర్,వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని,ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు అందించారని,తమిళనాడు గవర్నర్ గా కూడా పని చేశారని తెలిపారు. మహనీయుల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలపై యువత చైతన్యం కావలసిన అవసరం ఎంతైనా ఉంది

-గ్రామాల అభివృద్ధి పై యువత మార్పు చైతన్యం ం తప్పకుండా అవసరం

సంగారెడ్డి డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



ఒకప్పుడు రాజకీయాలు వంటి ఆసక్తి చూపుని యువతరం ఇప్పుడు పూర్తి జ్ఞానంతో, చైతన్యంతో ముందుకు వస్తున్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం డాకూర్ గ్రామానికి చెందిన టి .అరవింద్. BA. MA.(పొలిటికల్ సైన్స్) అని యువకుడు రాజకీయాల్లో యువత భవిష్యత్తు పైన రాసినటువంటి ఆయన ఆవేదన తెలియజేశారు. గ్రామ యువతలో ఎన్నికలు ప్రభుత్వ పాలనపట్ల పెరిగిన అవగాహన అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది, కేవలం ఓటు వేయడం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనడం సరి అయిన నాయకుడిని ఎన్నుకోవడం పై మీరు దృష్టి సారిస్తున్నారు. విధానాలపై లోతైన విశ్లేషణ ఈ యువత కేవలం నాయకుల వ్యక్తిగత ప్రతిష్టను చూడకుండా వారి విధానాలు మరియు ప్రణాళికల పై లోతైన చర్చలు చేస్తున్నారు. నిజమైన సమాచారం యువకులు, సోషల్ మీడియాను కేవలం వినోదం కోసం కాకుండా ప్రభుత్వ పథకాలు, స్థానిక సమస్యలు, బడ్జెట్ కేటాయింపులు వంటి అంశాలపై నిజమైన సమాచారాన్ని సేకరించడానికి వినియోగిస్తున్నారు. తప్పుడు వార్తలను సులభంగా గుర్తిస్తున్నారు. ప్రశ్నించే వంతుత స్థానిక ప్రతినిధులు, అధికారులు పనితీరుపై నిర్భయంగా ప్రశ్నిస్తున్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం సామూహికంగా కృషి చేస్తున్నారు. ప్రలోభాలకు దూరం: ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు పూర్తిగా దూరంగా ఉండాలని వీరు నిర్ణయించుకున్నారు. ఓటు హక్కును పవిత్రమైన ఆయుధంగా భావిస్తున్నారు.. గ్రామానికి ఒక వారం చురుకుగా ఉంటేనే నాయకులు బాధ్యతగా ఉంటారు మన గ్రామ భవిష్యత్తు ఇప్పుడు సరియైన చేతుల్లోకి వెళుతుంది అని తెలిపారు. యువకుడు,యువతి మరొకరు పేరు స్పందిస్తూ రాజకీయాల ప్రభవం మన చదువు ఉద్యోగం ఆరోగ్య సంరక్షణపై ఉంటుంది. అందుకే మేము వాటిని అర్థం చేసుకొని సామాజిక బాధ్యతతో ఓటు వేయాలని నిర్ణయించుకున్నాము మార్పు మన నుంచే మొదలవ్వాలి, అని తెలిపారు భవిష్యత్తుకు భరోసా యువతలో వచ్చిన ఈ పరివర్తన గ్రామ రాజకీయాలకు కొత్త దిశను చూపుతుంది. చైతన్యవంతమైన విజ్ఞానవంతమైన యువతరం తమ గ్రామ అభివృద్ధికి మెరుగైన ప్రజాస్వామ్యానికి పటిష్టమైన పునాది వేస్తున్నారు అనడంలో సందేహం లేదు

**ఈ మార్పు ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని ఆశిద్దాం.**

మన భారతదేశంలో 15బి21 గల 371 మిలియన్లకు పైగా యువకులు ఉన్నా మన దేశం అనగా మొత్తం జనాభాలో 25 శాతం యువకులే ఉన్నారు అంటే అత్యధికంగా యువత కలిగిన మన భారతదేశంలో చాలామంది యువకులు, విద్యకు తగిన ఉద్యోగం లేకుండా సరియైన ఉపాధి లేకుండా, నష్టపోతున్నారు. ఇలా జరగకుండా ఉండాలి అంటే యువత రాజకీయ రంగ ప్రవేశం చేయాలి. అంటే యువత రాజకీయ ప్రవేశం చేసిన రోజు మన దేశంలో చాలామంది అబ్దుల్ కలాం లను చూడవచ్చు. మన స్వామి వివేకానంద గారు చెప్పిన విధంగా ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగిన వంద మంది యువకులను నాకు ఇస్తే నేను ప్రపంచాన్ని మార్చేస్తానన్నాడు. కావున యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు కాబట్టి ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి, కాబట్టి ఈ యొక్క మార్పు పల్లెల్లో నుంచి పట్టణం వరకు చేరాలి గల్లీ నుండి ఢిల్లీ వరకు చేరాలి అని ఆశిద్దాం.

## నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

-బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పొట్లపల్లి జీడయ్య కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించ ప్రార్థన

డిసెంబర్ 4 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)



కొణిజర్ల మండలం: చిన్నగోపతి సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పొట్లపల్లి జీడయ్య సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్నాను. ఈకార్యక్రమంలో జీడయ్య మాట్లాడుతూ నా ఎన్నికల గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించ ప్రార్థన నన్ను గెలిపిస్తే గ్రామపంచాయతీని అభివృద్ధి చేసి ప్రగతి పదంలో నడిపిస్తానని గ్రామ ప్రజలకు అండగా ఉంటానని గత 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా రాజకీయ జీవితంలో ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని గ్రామ ప్రజలు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డు మెంబర్లుగా 1 వ వార్డు నెంబర్ గా కొమ్ము ప్రేమ్ కుమార్ గౌను గుర్తు. 2వ వార్డు బెల్లంకొండ ఉష స్టూలు గుర్తు. 3వ వార్డు నోముల జనార్దన్ రావు స్టూలు గుర్తు. 4వ వార్డు జూపూడి యాకోబు గౌను గుర్తు. 5వ వార్డు లింగాల కిషోర్ కుమార్ స్టూలు గుర్తు. 6వ వార్డు బొడ్డు పున్నమ్మ గౌను గుర్తు. 7వ వార్డు బండారు వెంకన్న గ్యాస్ పొయ్యి గుర్తు. 8వ వార్డు చల్లా నరసింహారావు గౌను గుర్తు. 9వ వార్డు చల్లా శైలజ గ్యాస్ పొయ్యి. 10వ వార్డు పొట్లపల్లి గంగమ్మ గౌను పై గుర్తులపై ఓట్లు వేసి గెలిపించ ప్రార్థన.

## మొదటి ప్రయత్నంలోనే బీఎస్సీ నర్సింగ్ సీటు సాధించిన రక్షితకు సన్మానం



ఇల్లంతకుంటకు డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన బండారి రక్షిత మొదటి ప్రయత్నంలోనే బీఎస్సీ నర్సింగ్ సీటు సాధించింది. ఈ సందర్భంగా ఆమెను 10వ వార్డుకు పోటీ చేస్తున్న అభ్యర్థి బండారి మాధవి - నర్సయ్య శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వైద్యరంగంలో ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, గైని కిరణ్ , బండారి సతీష్, సత్యనారాయణ, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం సహకార నగర్‌లో గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ కేంద్రంలో సేవా కార్యక్రమం






(తెలంగాణ పత్రిక డిసెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం సహకార నగర్ ప్రాంతంలో గల గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ &పునరావాస కేంద్రంలో ఈరోజు సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జక్రిపోతుల అయాన్ అన్న ప్రసన్న వేడుకను పురస్కరించుకొని, సాయి శివ కేంద్రంలోని మానసిక దివ్యాంగులైన చిన్నారులకు ప్రత్యేక భోజనాలను ఏర్పాటు చేశారు. పిల్లలతో ఆనందంగా గడుపుతూ వారికి స్నేహపూర్వకమైన సేవలను అందించడం ద్వారా సాయి శివ సేవాభావం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చట్టు నందిని గారు, యాజమాన్య సభ్యులు సైదులు మంజుల పాల్గొని, సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సాయి శివ ని అభినందించారు.కేంద్రంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు, పిల్లల పునరావాసం కోసం అందిస్తున్న సహకారం ప్రశంసనీయం అని పాల్గొన్న వారు పేర్కొన్నారు.

## రాండమైజేషన్ ప్రక్రియ పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 4

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బి.సత్యప్రసాద్, జనరల్ అబ్జర్వర్ రమేష్ తో కలిసి మూడవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండమైజేషన్ చేపట్టినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నడిగడ్డలో ఎమ్మార్పీఎస్ అంటే గ్రామ గ్రామాన వెలసిన వ్యక్తి అమరుడు ప్రసాద్

**-ఐజ ప్రసాద్ మాదిగ 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి( తెలంగాణ పత్రిక):**

జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఎంఆర్పిఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు ఐజ ప్రసాద్ మాదిగ 11వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఐజ ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు అమరులైన ఉద్యమకారులను వారి ఆశయాలను వారి ఆలోచన విధానాన్ని సమాజానికి అంది ఇవ్వాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ దేశంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రచించిన రాజ్యాంగం ద్వారా ఈ దేశంలో సామాజిక ఉద్యమాలు కుల ఉద్యమాలు దండోరా ఉద్యమాల ప్రజల్ని చైతన్యవంతం చేశాయి. అందులో భాగంగా ఈ నడిగడ్డలో కీర్తిశేషులు ప్రసాద్ మాది గారు ప్రతి ఉద్యమంలో తన వంతు పాత్ర నిర్వహించి అనేక సామాజిక ఉద్యమాలు, కుల ఉద్యమాలు, ప్రజాసేవ కార్యక్రమాలు చేశారని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు పులికల్ ప్రభాకర్, కిస్టఫర్, మిట్టదొడ్డి ఇమ్మానియేల్, బలిగేర ముఖ్యరన్న, డాక్టర్ రాజు, బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప, బీమ్ ఆర్మీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ప్రకాష్, మీడియా మిత్రులు నరసింహులు శేఖర్ బాబు, బీఎస్పీ సీనియర్ నాయకులు, రాజరత్నం, ఉప్పల దేవన్న, శాస్త్రి, రాజు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు

**ు-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కలెక్టరేట్లో :-ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాల్గవ వర్ధంతి సభను ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తు కోసం కొణిజేటి రోశయ్య ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పట్టణంలో ప్రజల మధ్యకు నేరుగా వచ్చిన ఎమ్మెల్యే జారె

**-ఫుట్‌పాత్ టీ స్టాల్‌లో టీ తాగిన ఎమ్మెల్యే**
**-తోపుడు బండ్ల వ్యాపారులను ఆప్యాయంగా పలకరింపు**

**అశ్వారావుపేట ఆర్ సి, డిసెంబర్ 4, తెలంగాణ పత్రిక.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేపట్టిన పర్యటన అసలైన ప్రజాప్రతినిధి ఎలా ఉండాలో చూపించింది. ఎటువంటి ప్రోటోకాల్ లేకుండా, భారీ కాన్వాయ్ లేకుండా, ప్రత్యేక ఏర్పాట్లు లేకుండా %-% సాదాసీదాగా ప్రజల్లోకి వచ్చిన ఆయనను చూసి పట్టణమంతా ఉత్సాహంగా మారింది. ప్రజల మధ్య జీవన విధానాన్ని దగ్గరగా అర్థం చేసుకునేందుకు, వారి సమస్యలు స్వయంగా వినేందుకు, చిన్న వ్యాపారుల పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ పర్యటన పూర్తిగా ప్రజాకేంద్రీకృతంగా సాగింది.

**ఫుట్‌పాత్ టీ స్టాల్ వద్ద ఆగి టీ తాగిన ఎమ్మెల్యే - ప్రజల్లో విశేష స్పందన**

అశ్వారావుపేట ప్రధాన రహదారిలో నడుచుకుంటూ వచ్చిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రహదారి పక్కన ఉన్న చిన్న ఫుట్‌పాత్ టీ స్టాల్ వద్ద ఒక్కసారిగా ఆగారు. అక్కడ టీ తయారు చేస్తున్న యజమానిని దగ్గరకు వెళ్లి పలకరించి, "ఒక కప్పు మీ టీ ఇవ్వండి అన్నా" అని చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎమ్మెల్యే సహజంగా పక్కనే ఉన్న ప్లాస్టిక్ కుర్చీలో కూర్చుని టీ తాగుతుండగా, అక్కడ ఉన్న పాదచారులు, చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు ఆయన చుట్టూ చేరారు.

**టీ స్టాల్ యజమాని మాట్లాడుతూ,**

"మా బండి వద్ద ఎమ్మెల్యే కూర్చొని టీ తాగుతారని ఎప్పుడూ ఊహించలేదు. ఇంత సింపుల్‌గా జనంతో కలిసిమెలిసి తిరిగే నాయకుడు అరుదు" అని అభిప్రాయపడ్డారు.

ఎమ్మెల్యే టీ తాగుతూ స్టాల్ యజమాని సమస్యలు, ఆదాయం, రోజువారీ కష్టాల గురించి వివరించారు.

**తోపుడు బండ్లపై ఆకుకూరలు అమ్మేవారిని ఒక్కొక్కరిని పలకరించిన ఎమ్మెల్యే**

తదుపరి ప్రాంతంగా ఎమ్మెల్యే మార్కెట్ బజారును సందర్శించారు. అక్కడ తోపుడు బండ్లపై ఆకుకూరలు, కూరగాయలు అమ్ముతూ జీవనం సాగిస్తున్న మహిళలు, వృద్ధులను ప్రత్యేకంగా పలకరించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి: "మీ అమ్మకాల పరిస్థితి ఎలా ఉంది? ఎవరైనా మీకు ఇబ్బందులు పెడుతున్నారా? ప్రభుత్వ పథకాలు మీకు అందుతున్నాయా?" అని ప్రశ్నించారు. ఒక మహిళ ఎమ్మెల్యే చేతులు పట్టుకుని, "రోజూ మా బండి లాగి కూరలు అమ్ముకుంటాం. మీరిలా వచ్చి మా దగ్గరికి రావడం మా అదృష్టం" అని చెప్పగా, ఎమ్మెల్యే ఆమెను ధైర్యపరిచారు. చిన్న వ్యాపారుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. మార్కెట్ ప్రాంతంలో సరైన స్థలాలు, షెడ్లు, శానిటేషన్ వ్యవస్థ ఉండేందుకు త్వరలో ప్రణాళిక సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల దుస్థితిని పరిశీలించారు. పాత వీధుల్లో నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. అధికారులను పిలిపించి: "వర్షాకాలం ముగిసింది, వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలి. ప్రజలకి తాగునీరు నిరంతరంగా చేరాలి. వీధి దీపాలు ఎక్కడ పనిచేయడం లేదో వెంటనే లిస్ట్ తీసుకుని మరమ్మతులు చేయాలి" అని ఆదేశించారు. పర్యటనలో చిన్నపిల్లలు ఎమ్మెల్యేను చూసి పరుగెత్తుకుంటూ వచ్చారు. వారితో మాట్లాడి, చదువు ఏ తరగతి వరకు చేశారో అడిగి ప్రోత్సహించారు. కొందరు యువకులు ఎమ్మెల్యేతో సెల్ఫీలు తీసుకోవడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. "సాధారణ ప్రజల మధ్యలో ఇలా తిరిగి, టీ బండి వద్ద కూర్చొని టీ తాగే ఎమ్మెల్యే ని చూడటం మాకు కొత్తగా ఉంది. మా సమస్యలు నేరుగా విని వెంటనే స్పందించడం మా భరోసాను పెంచింది." ప్రజాసేవనే తన ధ్యేయమని, చిన్న వ్యాపారుల అభివృద్ధి చెందటం అంటే పట్టణ అభివృద్ధే అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. సంవత్సరాల తర్వాత అశ్వారావుపేట ప్రజలు నిజమైన ప్రజాకార్యకర్తను చూసిన రోజు అని స్థానికులు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే పర్యటన పట్టణంలో చురుకుదనం తీసుకువచ్చి, ప్రజల్లో కొత్త ఆశలను నింపింది.





# శేషగిరి నగర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ, బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న, ఆంగోత్, లలిత

**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని, హేమచంద్రపురం, నామినేషన్ సేకరణ కేంద్రంలో, నామినేషన్ వేసి మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ పాలనలో, గత సర్పంచ్ ఆంగోత్ కిషన్ నాయకత్వంలో, పల్లె పకృతి వనం, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, కోటి రూపాయలు విలువ చేసే రోడ్లు, గ్రామపంచాయతీ ఆఫీసు, మొత్తం కలిపి రెండు కోట్ల 50 లక్షల రూపాయలు, కెసిఆర్ తో కొట్లాడు తెచ్చి అభివృద్ధి చేసిన, మన మాజీ సర్పంచ్ ఆంగోత్ కిషన్, ఈసారి, ఎస్టీ మహిళ కావడంతో, తన భార్య అయిన, ఆంగోత్ లలిత, ని నామినేషన్ వేయడం జరిగింది, పోయినసారి అభివృద్ధి పనులు చేసిన విధంగా, ఈసారి కూడా, గెలిచిన తనంతరం, పోయిన అభివృద్ధి కంటే ఈసారి ఎక్కువ అభివృద్ధి పనులు చేసుకునే విధంగా, నా వంతు సహాయ శక్తుల పనిచేస్తానని, ఈ పత్రిక ప్రకటి ద్వారా హామీ ఇస్తున్నాను, ఈసారి కూడా బంపర్ మెజార్టీతో, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి, ఆంగోత్ లలిత, ని గెలిపించాలని, వాటర్లకి హామీ ఇస్తున్నారు, ఈ నియోజకవర్గంలో, వనమా నాయకత్వంలో కెసిఆర్ నాయకత్వంలో ఈ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దామని, ఇంటింటికి కలియ తిరుగుతూ, మునుపటి కంటే ఎక్కువ అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తానని, పార్టీ నాయకత్వం సలహాలు సూచన మేరకు పనిచేస్తానని, ఏ ఒక్క వాటర్ కి ఏ అవసరం వచ్చినా, ముందుండి నడిపిస్తానని, ఈ యొక్క కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ ఆంబోతు, కిషన్ నాయక్, మూడో వార్డ్ మెంబర్, వాంకుడు లక్ష్మి, ఒకటో వార్డ్ మెంబర్, ఆంబోతు హరిక, యువజన నాయకులు, మందపల్లి అరుణ్, ఆంగోత్ ప్రసాద్, ఆంబోతు దినేష్ నాయక్, ఆరో వార్డ్ మెంబర్, వెంకటేశ్వర్లు, బోడ కవిత, తదితరులు పాల్గొన్నారు,



# శనగల రాధాకృష్ణ అనాధాశ్రమానికి కరెంట్ ఇన్వెటర్ బహుకరణ.

**కోదాడ : డిసెంబర్ 04(తెలంగాణ పత్రిక)**

వాసవి క్లబ్ కోదాడ మరియు వాసవి వనితా క్లబ్ వారు గురువారం కోదాడ శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధాశ్రమానికి కరెంట్ ఇన్వెర్టర్, 2,వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుళ్ళ రామకృష్ణ , జిల్లా (104 ఏ) గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, కేబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, కేబినెట్ ట్రెజరర్ వెంపటి శబరీనాథ్ ల కృషితో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంధానకర్త గా వ్యవహరించిన ఆర్ సి బెలిదే భరత్, డిపిఓ ఇమ్మడి సతీష్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వెంపటి నాగలక్ష్మి, సెక్రటరీ వంగవీటి సుజాత, కోశాధికారి వంకాయల స్వాతి, ఐపీసీ పబ్బా గీతా దేవి, ఐపీసీ జగిని ప్రసాద్, ఆర్ సి బెలిదే భరత్, ఆర్ఎస్ బోనాల సైదారావు, ఆర్ ఇ సి. కొండూరి మాధవి, డీపీఓ ఇమ్మడి సతీష్ బాబు, డీపీఓ బండారు శ్రీనివాసరావు, డీపీఓ యాదా రాణి, డీపీఓ ఓరుగంటి రమాదేవి, జెడ్ సి లు తోడుపునూరి మంజుల, గుండా ప్రవీణ్ కుమార్,స్వామి శ్రీనివాసరావు మరియు ఆశ్రమ నిర్వాహకులు శనగల జగన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏన్కూర్ లోని ఓ కూల్ డ్రింక్ షాప్ లో 200 మద్యం బాటిల్లను సీజ్

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 04:**

బుధవారం నాడు రాత్రి ఏన్కూరు మండల పరిధిలో ఆది నరసింహారావు(36) తండ్రి పేరు మోహన్ రావు కులం కాపు చెందినవాడు వృత్తి కూల్ డ్రింక్ షాపు అను అతను ఎలక్షన్ నియమావళి ని ఉల్లంఘించి అక్రమంగా మద్యం అమ్ముతున్నందున సెక్షన్ 34 (ఎ) ఎక్సైజ్ ఆక్ట్ కింద అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్సై నారబోయిన సంధ్య తెలిపారు. వారి నుంచి మొత్తం 200 బాటిల్స్, (37 లీటర్ల మద్యం) (41 వేల 500 రూపాయల విలువ ) బాటిల్లను సీజ్ చేయడం జరిగింది అని తెలిపారు. ఎవరైనా ఎలక్షన్ నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఏనుకూరు ఎస్సై తెలిపారు.



# విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

**ముథోల్:04డిసెంబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయురాలు ఆర్.విజయలక్ష్మి ప్లేట్లను గురువారం పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రతిరోజు స్టీల్ ప్లేట్లలో భోజనం చేయాలనే ఉద్దేశంతో రూ.10వేల విలువ గల100 స్టీల్ ప్లేట్లను అందజేశారు. దీంతో తోటి ఉపాధ్యాయురాలు ఆర్.విజయలక్ష్మి గొప్ప మనసుతో ప్లేట్లను పంపిణీ చేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.



# శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్ ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు

**సంగారెడ్డి డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....**

సంగారెడ్డి జిల్లాలోని బర్దిపూర్ దత్త గిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్ నందు దత్త జయంతి సందర్భంగా ఆశ్రమానికి విదుర్ చానల్ అధినేత సాయికుమార్ గౌడ్, మరియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పట్నం సురేష్ గారు, ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్ రావు, బర్దిపూర్ నందు దత్త జయంతి ఉత్సవంలో పాల్గొని వారికి ప్రసాదములు అందజేయడం జరిగినది.



## కాంగ్రెస్ నాయకురాలు నసీమా మృతి చెందడం బాధాకరం

**-పిఎస్ఆర్ టీం సంతాపం**

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక)



ఖమ్మం నగరం: నిజాంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఎండి.నసీమా మృతి చెందారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ టీం పాల్గొని మృతి చెందిన నసీమా మృతదేహాన్ని పరామర్శించి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ నాయకురాలు ఎండి నసీమా మృతి చెందడం బాధాకరమని వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని మంచి కార్యకర్తను కోల్పోయామని పిఎస్ఆర్ టీమ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమామ్ బాయ్, ఉమ్మినేని కృష్ణ, మందవడపు నాగేశ్వరరావు, మోతుకూరి శ్రీను, దుర్గా అన్న, మొగిలిచర్ల సైదులు, కరాటే వేణు తదితరులు పాల్గొని మృతి చెందిన నసీమాకు సంతాపం శ్రద్ధాంజలి తెలిపారు

## వీణవంక లో నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కరీంనగర్ సిపి గౌష్ అలం..

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 4 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలంలో గురువారం పోలింగ్ కేంద్రాలను, నామినేషన్ కేంద్రాలను కరీంనగర్ సిపి గౌష్ ఆలం పరిశీలించారు. చల్లూరు గ్రామంలో, వీణవంక మండల కేంద్రంలో నామినేషన్ కేంద్రాలను, జరగబోవు ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏసిపి మాధవి, సిఐ లక్ష్మీనారాయణ, ఎస్సై ఆవుల తిరుపతి తో కలిసి పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మూడో విడతలో జరగబోవు సర్పంచ్,వార్డ్ మెంబర్ల ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రం సీసీ కెమెరాల పర్యవేక్షణ కొనసాగుతుందని, గ్రామాల్లో యువకులు, రాజకీయ నాయకులు, పార్టీల నాయకులు, అభ్యర్థులు ఎన్నికలు సజావుగా నిర్వహించుకునేందుకు, గ్రామాలలో సహకరించాలని, అభ్యర్థులు పార్టీల నాయకులు ఎన్నికల నియమాలని అనుసరించాలని,లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని కరీంనగర్ సిపి గౌష్ ఆలం హెచ్చరించారు.

## ఆచార్య గడ్డం రాంరెడ్డి 96వ జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్,డిసెంబర్4(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న కూడలిలోని విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఆర్. బి. వి. ఆర్. ఆర్. సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మెన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్ రెడ్డి, ఆర్ బి వి ఆర్ ఆర్ జెనరల్ సెక్రెటరీ బండ గోపాల్ రెడ్డిలు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాంరెడ్డి ఆశయాలు కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమానంతరం అతిథులు మాట్లాడుతూ ఆచార్య గడ్డం రాంరెడ్డి ఆశయాలు కొనసాగించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు దూర విద్య పితామహులుగా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు చదివేందుకు కృషి చేసిన మహనీయులు అని గుర్తు చేసుకున్నారు. విద్యారంగంలో ఎనలేని కృషి చేసిన మహనీయులు భారత పూర్వ ప్రధాని మన్మోహన్ సింగ్ చదివిన లండన్ లో ఉన్నత విద్యాభ్యాసాన్ని పూర్తిచేశారని తెలిపారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొట్టమొదటి వైస్ ఛాన్సలర్ గా పని చేశారని గుర్తు చేశారు. వారు చూపించిన బాటలో నడుస్తూ వారి జయంతి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్ రెడ్డి, ఆర్ బి వి ఆర్ ఆర్ జెనరల్ సెక్రెటరీ బండ గోపాల్ రెడ్డి , టి జి సి టి ఏ రాష్ట్ర జెనరల్ సెక్రెటరీ డాక్టర్ కే సురేందర్ రెడ్డి, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కో ఆర్డినేటర్ సత్య ప్రకాశ్, ఎస్ ఆర్ ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, ప్రొఫెసర్ డాక్టర్ వి శ్రీనివాస్, పలువురు రెడ్డి సంఘం బాధ్యులు, ఓపెన్ యూనివర్సిటీ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవతల పైన అసభ్యకరంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ వెంటనే చెప్పాలి

తెలంగాణ పత్రిక జహీరాబాద్ నియోజకవర్గం ప్రతినిధి,డిసెంబర్ 04,



సంగారెడ్డి జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శివకుమార్ గారు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2025 డిసెంబర్ మొదటి వారంలో,ఒక కార్యక్రమంలో హిందూ దేవతల గురించి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఖండిస్తూ ఇలాంటి వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయని ఆయన విమర్శ చేశారు.హిందూ దేవతలపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలు కండిస్తూ యావత్ హిందూ బంధువులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే భైరంగా క్షమాపణలు చెప్పాలని ఆయన అన్నారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందూ సమాజానికి ప్రమాదం

**– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ పార్టీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి ప్రమాదకరంగా మారారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ మండిపడ్డారు. హిందూ దేవతలపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన కఠినంగా స్పందించారు. అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడ గుట్టకమాన్ వద్ద యువమోర్చ అధ్యక్షులు ఆకాష్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగానికి ప్రత్యేక పూజలు చేసి, “రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రబోధం కలగాలి” అని విన్నవించారు. ఈ సందర్భంలో అడెల్లి రవీందర్ మాట్లాడుతూ “జూబ్లీహిల్స్‌లో గెలిచిన కండల పురముతో మైనార్టీల మెప్పు కోసం హిందూ దేవుళ్లను అవమానించడం అత్యంత దారుణం. ఇలాంటి వ్యాఖ్యలను హిందూ సమాజం ఎప్పటికీ క్షమించదు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఖచ్చితంగా తరిమికొడతారు” అని హెచ్చరించారు. హిందూ సమాజం ఇకపై చైతన్యం చెంది, ఇటువంటి ధర్మద్రోహపు వ్యాఖ్యలకు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆగరెడ్డి, యువమోర్చ అధ్యక్షులు ఆకాష్,



పట్టణ ప్రధాన కార్యదర్శులు శ్రావణ్, రమేశ్ రెడ్డి, ప్రభాకర్, మహిళా మోర్చా అధ్యక్షులు స్వప్న, ప్రధాన కార్యదర్శి తులసి, రఘుపటేల్, రమాదేవి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా ఆదరించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**– పోతంగల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గంధపు చైతన్య పవన్**

పోతంగల్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 4.

పోతంగల్ మండలంలోని గంధపు చైతన్య పవన్ కుమార్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుస్తూ పోతంగల్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అందరు నన్ను ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కోరారు. ఈ ప్రచారం సందర్భంగా గంధపు పవన్ కుమార్ మాట్లాడుతూ.... గతంలో ఎంపీపీ పదవిని చేసిన అనుభవంతో పోతంగల్ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని అన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాల్ రాజ్ సహాయ సహకారాలతో ప్రత్యేక నిధులను తీసుకొస్తూ వార్డుల



వారిగా సమస్యలను పరిష్కరిస్తూ కాలనీలను అభివృద్ధి చేస్తానన్నారు. మండల కేంద్రంలో నూతన భవనాల కొరకు నిధులను తీసుకొస్తానన్నారు. మేజర్ గ్రామపంచాయతీ ఉన్నందున సమర్థవంతమైన పాలన అందించుటకు గ్రామ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పెద్దల సహకారంతో ఎన్నికలు బరిలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామ పెద్దల సహాయ



సహకారాలతో వారి అండదండలతో ప్రతి సమస్యను పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వర్ని శంకర్ మాజీ ఎంపీటీసీ కేశ వీరేశం యంగ్ అండ్ డైనమిక్ మైనార్టీ లీడర్ మన్సూర్ యువ నాయకులు గంధపు బజరంగ్ దత్తు రాజు సుద్దాం దాన్ రాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# “అవినీతి అనకొండగా మారిన రేవంత్ ప్రభుత్వం...!”




**-హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ పేరుతో 5 లక్షల కోట్ల భూ కుంభకోణం**

**– కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఘాటు విమర్శలు**

తెలంగాణ పత్రిక హైదరాబాద్ డిసెంబర్ 4:

హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక వాడల్లో ఉన్న సుమారు 5 లక్షల కోట్ల విలువైన భూములను దోచుకునే కుట్రకే (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ) రూపకల్పన చేశారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ కుంభకోణంపై బిఆర్ఎస్ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు హాజరై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన, ముఖ్యంగా భూవ్యవహారాలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. పారిశ్రామిక ప్రగతికి, ఉపాధి అవకాశాలకు ఉపయోగపడాల్సిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అప్పగించేందుకు కుట్ర చేసిందని ఆయన




ఆరోపించారు. పరిశ్రమల కోసం గతంలో ఇచ్చిన భూములను ఇప్పుడు అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల కోసం ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా ఇవ్వడం ప్రజలపై చేసిన ద్రోహమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మార్కెట్ విలువ గజానికి లక్షన్నర రూపాయలుగా ఉంటే, ఈ ప్రభుత్వం కేవలం 4,000 రూపాయలకు భూములు ఎలా కట్టబెడుతుందని ఆయన ప్రశ్నించారు. పేదలకు ఇండ్లు, పాఠశాలలు, ఆసుపత్రులకు స్థలం లేదని చెప్పే ప్రభుత్వం 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న తీరు ఆశ్చర్యకరం అన్నారు. ఈ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని, ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన అవసరం ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. జీడిమెట్ల ప్రాంతంలో భూముల మార్కెట్ ధర గజానికి కనీసం లక్ష రూపాయలుగా ఉండగా, కేవలం 4,000 రూపాయలకు ప్రైవేట్ వ్యక్తులకు భూములు ఇస్తామని ప్రభుత్వం చెబుతుండటం స్పష్టమైన కుంభకోణానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పారిశ్రామిక



ప్రాంతాలను అపార్ట్‌మెంట్ వ్యాపారానికి వదిలేయడం వల్ల వేలాది మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. తాము అమలు చేసిన గ్రిడ్ పాలసీ ద్వారా ఐటీ కార్యాలయాలే ఏర్పడేలా అనుమతులు ఇచ్చామని, అవి ఉపాధి అవకాశాలను పెంచాయని గుర్తు చేశారు. కాలుష్య రహిత పరిశ్రమలకు మాత్రమే పారిశ్రామిక భూములు కేటాయించాలి గాని రియల్ ఎస్టేట్ కోసం అప్పగించరాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్మాసిటీని కూడా రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మలుస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ కుంభకోణాన్ని బహిర్గతం చేసే లక్ష్యంతో అఖిలపక్ష సమావేశాలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. భూములను ఆదుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. అనంతరం కేటీఆర్ జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమలను సందర్శించి, కార్మికులతో వారి సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండగట్టులో 36వ గిరి ప్రదక్షిణ మహోత్సవం వైభవం

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లాల భక్తుల సందడి**

కోడిమ్యాల డిసెంబర్ 4.తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా, మల్యాల మండలం, ముత్యంపేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వేదికగా 36వ గిరి ప్రదక్షిణ మహోత్సవం గురువారం నాడు అత్యంత వైభవంగా జరిగింది.?చిలుకూరి శివాలయం ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారామ్ మహారాజ్ వారి ఆధ్వర్యంలో, ఉదయం 7 గంటల ప్రాంతంలో ఈ పవిత్రమైన గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి వారిని స్మరించుకున్నారు.ఆధ్యాత్మిక అనుభూతి, సకల కార్యసిద్ధి! ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారామ్



మహారాజ్ భక్తులకు గిరి ప్రదక్షిణ గొప్పదనాన్ని వివరించారు.ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రదక్షిణ చేయడం భక్తులకు లోతైన ఆధ్యాత్మిక అనుభూతిని ఇస్తుందని, దీని ద్వారా పాపాలు తొలగిపోతాయని తెలిపారు.గిరి ప్రదక్షిణలో పాల్గొనడం వల్ల కోరికలు నెరవేరుతాయని, సర్వ గ్రహ, శని పీడలు వంటి అన్ని బాధలు తొలగిపోతాయని వివరించారు.గిరి ప్రదక్షిణ



చేసిన వారికి భూప్రదక్షిణ చేసినంత పుణ్యం లభిస్తుందని, తద్వారా సకల కార్యాలు సిద్ధిస్తాయని, ఆయురారోగ్యాలు లభిస్తాయని భక్తులకు తెలియజేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆదిరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, సుమంత్, శ్రీనివాస్, దేవేందర్, ప్రవీణ్, శ్రీనివాస్ రాజు, ప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డి బస్టాండ్‌లో కాలం చెల్లిన బిస్కెట్ ప్యాకెట్స్

**-ప్రజారోగ్యంతో చెలగాటం! పర్యవేక్షణ కరవు!**

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 04, ( తెలంగాణ పత్రిక )

ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని దుకాణాలలో కాలం చెల్లిన (డేట్ ఎక్సపైరెడ్) బిస్కెట్ ప్యాకెట్లను విక్రయిస్తున్న దారుణ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇది వినియోగదారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, సంబంధిత అధికారులు, ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

**వివరాలు ఇలా ఉన్నాయి**

గురువారం రోజున ఓ కస్టమర్ బస్టాండ్‌లోని ఒక షాపులో బిస్కెట్ ప్యాకెట్ కొనుగోలు చేశారు. దాన్ని తిందామని చూడగా, దానిపై ఉన్న ఉత్పత్తి గడువు (ఎక్సపైరీ డేట్) ఎప్పుడో ముగిసినట్లు గుర్తించి ఆందోళన చెందారు. ఇలాంటి కాలం చెల్లిన ఆహార పదార్థాలను బస్టాండ్ వంటి అత్యంత రద్దీ ప్రాంతంలో అమ్ముతుండటం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సాక్ష్యాలతో సహా ఫొటోలు తీసి వాట్సాప్‌లో షేర్ చేయడంతో ఈ విషయం బయటపడింది. “ప్రయాణాల సమయంలో ఆకలితో హడావిడిగా ఉంటాం. సరిగ్గా చూసుకోకుండా కొని తింటే మా ఆరోగ్యం ఏమైపోవాలి? పిల్లలు కొంటే పరిస్థితి ఏమిటి? బస్టాండ్ పరిసరాల్లో కనీసం ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఆర్టీసీ అధికారులు పర్యవేక్షణ కూడా చేయరా?” – ఓ ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశారు.

**కనీస పర్యవేక్షణ కరవు**

బస్టాండ్ ఆవరణలోని దుకాణాలు ఆర్టీసీ పర్యవేక్షణలో ఉంటాయి. ఈ దుకాణాల్లో ఆహార పదార్థాల నాణ్యత, ధరలు, విక్రయించే వస్తువుల గడువు తేదీలను కనీసం తనిఖీ చేయాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులది. కానీ, ఇక్కడ అలాంటి పర్యవేక్షణ పూర్తిగా కొరవడినట్లు తాజా ఘటన నిరూపిస్తోంది. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు ఇక్కడ గాలికి వదిలేసినట్లు స్పష్టమవుతోంది.

**తక్షణ చర్యలు అవసరం**

ఆర్టీసీ అధికారులు తక్షణమే బస్టాండ్‌లోని అన్ని దుకాణాలలో విక్రయించే ఆహార పదార్థాల గడువు తేదీలను తనిఖీ చేయాలి. కాలం చెల్లిన వస్తువులను విక్రయించిన దుకాణంపై కఠిన చర్యలు తీసుకోవాలి.




ప్రజారోగ్యంతో చెలగాటమాడినందుకు ఆ దుకాణం లైసెన్స్‌ను రద్దు చేయాలి. ఆహార భద్రత శాఖ అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, బస్టాండ్ పరిసరాలలో తరచూ తనిఖీలు నిర్వహించాలి. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ యాజమాన్యం, ఆహార భద్రత శాఖ అధికారులు వెంటనే మేల్కొని తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు, ప్రజారోగ్య నిపుణులు కోరుతున్నారు.

# గణేష్ నగర్ లో చైల్డ్ గైడ్ సెంటర్ లో వికలాంగుల దినోత్సవ వేడుకలు

**– ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక

పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్‌లో గల చైల్డ్ గైడన్స్ సెంటర్‌లో డిసెంబర్ 6 వరకు కొనసాగనున్న వికలాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మండల అధ్యక్షులు కర్రె రాజేష్ 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కుర్ర షాలిని శ్రీకాంత్ గౌడ్ కార్పొరేషన్ మేనేజర్ క్రాంతి హాజరయ్యారు ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ వికలాంగుల పిల్లల అభివృద్ధి కోసం చైల్డ్ గైడన్స్ సెంటర్ అందిస్తున్న సేవలు ఎంతో



అభినందనీయమని పిల్లలకు అవసరమైన థెరపీ ప్రత్యేక విద్య మానసిక బలపర్చే కార్యక్రమాలు అందించడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు సమాజం ఇలాంటి పిల్లలను మరింత ప్రోత్సహించాలని వారికి అవసరమైన సహాయం అందించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ



కార్యక్రమం లో గణేష్ నగర్ కాలనీ అధ్యక్షులు నీలారపు అయిలయ్య యాదవ్ ప్రిన్సిపాల్ రజిని జనరల్ సెక్రటరీ ఎం జైని రోజ్ కుమారి బోర్డు మెంబర్ సిహెచ్ లక్ష్మి పి లక్ష్మి స్కూల్ ఇంచార్జి అర్నాల్డ్ జానతాన్ సీజీసీ ఫ్యామిలీ మెంబర్ సిబ్బంది, తల్లిదండ్రులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లుల పెండింగ్‌పై సీఎం ఢిల్లీ పర్యటనలో ఎందుకు మాట్లాడలేదు?

## బీసీ సాధికారిత సంఘం ధ్వజం

**-ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ డిమాండ్స్**

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 04, తెలంగాణ పత్రిక

ఢిల్లీలో డిసెంబర్ 1 నుంచి శీతాకాల పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పటికీ, కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో మన రాష్ట్రం నుండి మార్చి 17న ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదంకై కేంద్రానికి పంపిన రెండు రిజర్వేషన్ల బీసీ బిల్లులు (బిల్ నెంబర్ 3, బిల్ నెంబర్ 4) గత 8 నెలల నుంచి పెండింగ్‌లోనే ఉన్నాయని, నేటి సమావేశాల్లో వాటిని చర్చకు ప్రవేశపెట్టకపోవడం దుర్మార్గమైన చర్య అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తీవ్రంగా మండిపడ్డారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో ఢిల్లీ పర్యటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీలతో భేటీ అయినప్పుడు పెండింగ్‌లో ఉన్న ఈ బీసీ బిల్లుల గురించి చర్చించకపోవడంలో ఆంతర్యం ఏమిటని నరేందర్ ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై మాటిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి, అఖిలపక్షంతో, బీసీ జేఏసీ నేతలతో కలిసి కేంద్రంపై ఒత్తిడి తేవాలని, పార్లమెంటును స్తంభింపజేసి, ఢిల్లీని దిగ్బంధించాలని ఆయన డిమాండ్ చేశారు.

**-బీసీ బంధులో పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగుల జీతాలు కట్ చేయడంపై ఆగ్రహం**

?బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ నవంబర్ 18న జరిగిన బీసీ బంధులో పాల్గొన్న సుమారు 700 మంది ఆర్టీసీ ఉద్యోగుల జీతాలకు కట్ చేయడం పట్ల నరేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బీసీ రిజర్వేషన్ల అమలు పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుపుతుందని, బీసీ వర్గాలకు ఈ చర్య అర్థమౌతుందని అన్నారు. బీసీ సంఘాలు చేపట్టిన బందుకు మద్దతు తెలిపిన ప్రభుత్వం, నిరసనలో పాల్గొన్న ఉద్యోగులను వేధింపులకు గురిచేయడం



సరికాదని, బీసీ సాధికారిత సంఘం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిలుపుదల చేసిన జీతాలను వెంటనే చెల్లించాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని పొలాస నరేందర్ హెచ్చరించారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

**-సర్పంచ్ అభ్యర్థి తాటివార్ గంగామణి – రమేష్**

ముధోల్:04డిసెంబర్(తెలంగాణ పత్రిక)



ఒక్కసారి అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తానని ముధోల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తాటివార్ గంగామణి-రమేష్ కోరారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లో నామినేషన్ ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆశీస్సులతో మీ ముందుకు గ్రామ సర్పంచ్ గా బరిలో ఉంటానని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి పాటుపడతానని తెలిపారు. ప్రజల సమస్యను తన ఇంటి సమస్య గా తీసుకొని సమస్యల పరిష్కారానికి ఎజెండాగా నిలుస్తానన్నారు. గతంలో ప్రజల మనిషిగా, సేవకునిగా చేసిన పనులను గుర్తించాలని ఒక్కసారి అవకాశం ఇచ్చి ముధోల్ సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

# ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి మృతి

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 04, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ కు చెందిన గడ్డం జితేందర్ (30 )ట్రాక్టర్ నడుపుతూ ఉండగా వెనకున్న కేజీవిల్ ఊడిపోవడంతో ట్రాక్టర్ బోల్తా పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# “పారిశ్రామిక భూముల దోపిడీకి కాంగ్రెస్ కుట్ర”

**– వెంటనే పాలసీ రద్దు చేయాలి: బీఆర్ఎస్ నేతల ఆందోళన”**

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, డిసెంబర్ 4:




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ పేరుతో కోట్ల రూపాయల విలువైన పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. మేడ్చల్ పారిశ్రామికవాడలో ప్లకార్డులతో నిరసన తెలుపుతూ గురువారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పర్యటించారు. పారిశ్రామికవాడల భూములు పరిశ్రమల అభివృద్ధికి, స్థానికులకు ఉపాధి కల్పనకు చెందేవని, అటువంటి కీలకమైన భూములను ప్రైవేటు కంపెనీలకు అప్పగించటం ప్రజా వనరుల దోపిడీ అని నేతలు విమర్శించారు. ప్రజలను మోసం చేసే ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ ఆందోళనలో భాగమయ్యారు.

# అనుమతులు లేకుండా ర్యాలీలు ప్రచారాలు చేయవద్దు

**-కోదాడ పట్టణ సీఐ శివ శంకర్ నాయక్.**

కోదాడ : డిసెంబర్ 04(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున కోదాడ పట్టణంలో అధికారుల అనుమతులు లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిర్వహించరాదని. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 31 వ తేది వరకు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్ ఆదేశానుసారం పోలీసు అధికారుల అనుమతులు లేకుండా కోదాడ పట్టణంలో ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ కే. శివశంకర్ తెలిపారు మరియు ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించే విధముగా సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధము. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవని మరియు బాణాసంచా డీజే లు ఉపయోగించినచో వారిపై కఠిన చర్యలు ఉంటాయని పట్టణ సీఐ శివశంకర్ తెలిపారు .

# పెత్తందార్ల వ్యవస్థలో ఇథనాల్ ఫ్యాక్టరీ ప్రజలు తీర్పిస్తే ఏదైనా సొంతమవుతుంది



జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం.ప్రతినిధి( తెలంగాణ పత్రిక)

ప్రజా పోరాట విజయంతో పెద్ద ధన్వాడలో సంబరాలు.దఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ రైతులు, మహిళలు, యువకులు 12 గ్రామాల రైతులు సాధించిన తొలి విజయాన్ని మహనీయులు అంబేద్కర్, జ్యోతిరావు పూలే గార్లకు పూలమాలలు వేసి, టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కంపెనీ ప్రతినిధులు పెద్ద ధన్వాడ నుండి వేరే రాష్ట్రంలో స్థాపించడం కోసం అప్లికేషన్ పెట్టుకున్న విషయం తెలుసుకున్న రైతులు అందరూ ప్రజా విజయం అని అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించి ప్రజల ఐక్య పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. మహనీయుల స్ఫూర్తితో కంపెనీ రద్దు అయ్యేదాక ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు.

## ఖమ్మం జూనియర్ కబడ్డీ జట్టుకు కిట్ల పంపిణీ

- రాష్ట్రస్థాయిలో మెరిసేయాలని దయాకర్ రెడ్డి పిలుపు



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : మహబూబ్‌నగర్‌లో ఈ నెల 5 నుంచి నుంచి ప్రారంభమయ్యే జూనియర్ బాలుర తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఖమ్మం జిల్లా జట్టు సిద్ధమైంది. ఈ నెల 5 నుంచి 7 వరకు జరిగే ఈ పోటీల్లో పాల్గొననున్న ఖమ్మం జట్టుకు తుంబూరు దయాకర్ రెడ్డి ప్రత్యేకంగా కబడ్డీ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ%ß% ఖమ్మం జట్టు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎక్కువమంది యువ క్రీడాకారులు ఎంపికయ్యేలా శ్రమించాలని సూచించారు. జట్టుకు మెరుగైన సాధన కోసం మ్యట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల క్రిస్టాఫర్ బాబు తదితరులు పాల్గొన్నారు.ద

## బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

- పార్టీలోకి ఆహ్వానించిన జూపల్లి



అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 4, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం వినాయకపురం గ్రామంలో బిఆర్ఎస్ కి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ లొ చేరారు. మండల నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మాకు నచ్చి మాకు మేమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వాపోయారు.

## కామారెడ్డి గూడెం సర్పంచ్ అభ్యర్థిగా దుర్గ రాజు నామినేషన్ దాఖలు

దేవరుప్పుల, డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక):



మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పడమటింటి దుర్గారాజు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. దుర్గరాజును బిజెపి పార్టీ బలపరచగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్ కుమార్, బిల్లా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 4



జగిత్యాల పట్టణ కొత్త బస్టాండ్ నుండి నర్సింగ్ కళాశాల రోడ్డులో 1 కోటి రూపాయలతో డ్రైనేజీ ,20వ వార్డులో 20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, డిఇ ఆనంద్,ముప్పాళ్ళ రామచందర్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్,అడువాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు అనుమల్ల కృష్ణ హరి, శ్రీలత రామ్మోహన్ రావు,రాజ్ కుమార్, మహేందర్ మున్సిపల్ సిబ్బంది పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కోనేటి రోశయ్య నాలుగో వర్ధంతిని జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయం అధికారులు ఘనంగా నిర్వహించారు

సంగారెడ్డి డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వం కీర్తి శేషులు, కొనిజేటి రోశయ్య గారి నాలుగో వర్ధంతిని ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా నిర్వహించుటకు ఆదేశించినందున జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయం అధికారి ఎం కాసిం బేగ్ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దిగువన తెలిపిన పట్టణంలోని ప్రముఖ ఆర్యవైశ్య సోదరులు హాజరై శ్రీ. రోశయ్య గారు చేసిన సేవలు గుర్తు చేయడం జరిగినది. శ్రీ తుపాజీ అనంతకృష్ణ మహాసభ ఉపాధ్యక్షుడు, శ్రీ



కొంపల్లి విద్యాసాగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, బేజికం శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు సంగారెడ్డి జిల్లా, కొట్టి రవీందర్ రెడ్డి డి వై ఈ ఆర్ బి, రామకృష్ణ డివై. ఈ ఈ, మేడం రాధా కిషన్



బుచ్చలింగం, నామ భాస్కర్ పట్టణ కార్యదర్శి మరియు అక్షంతల మధు వర్తక సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్ రావు బుస శ్రీనివాస్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆహార శుద్ధి రంగంలో నిపుణుల కొరత పరిష్కారానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

-ప్రత్యేక శిక్షణ, సాంకేతికతల వినియోగం వివరాలు తెలపండి

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర సహాయ మంత్రిలిఢిల్లీ:లి ఆహార శుద్ధి రంగంలో నైపుణ్య లోటును పూరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని, కేవలం మూడు శాతం కార్మికులకు మాత్రమే ప్రత్యేక శిక్షణ ఉన్న నేపథ్యంలో..సాంకేతికతల వినియోగ వివరాలు తెలపాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా..ఈ అంశాన్ని లేవనెత్తగా కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల సహాయ మంత్రి రవ్ నీత్ సింగ్ బిట్టూ గురువారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

ఎఫ్ఐసీఎస్ఐ ద్వారా చర్యలు.. నైపుణ్య శిక్షణ కోసం ఫుడ్ ఇండస్ట్రీ కెపాసిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ ( ఎఫ్ఐసీఎస్ ఐ), జాతీయ నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ద్వారా సెక్టర్ స్కిల్ కౌన్సిల్ ఆమోదించిన 60 విభాగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.

**సాంకేతిక సంస్థలతో కలిసి 2.72 లక్షల మందికి శిక్షణ సర్టిఫికెట్లు**

ఎఫ్ఐసిఎస్ఐ విద్య, సాంకేతిక సంస్థలతో కలిసి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. 2015-16 నుంచి ఇప్పటివరకు 2.72 లక్షల మందికి శిక్షణ అందించి సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా.. 2.60 లక్షల మంది పిఎంకెవివై ద్వారా..విద్యాసంస్థలు, ఆహార శుద్ధి కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.

**ప్రమాణాలు పాటించే యూనిట్లకు ప్రాధాన్యం**

ఎన్ఐఎఫ్ టియం - తంజావూరు 110కంటే ఎక్కువ టెక్నాలజీలు అభివృద్ధి చేయగా ఇప్పటికే 75కు పైగా , కుంద్లీ 52 సాంకేతికతలను పరిశ్రమలకు, స్టార్టప్ లకు అందజేసినట్లు పేర్కొన్నారు. మొబైల్ ఫుడ్



ప్రాసెసింగ్ యూనిట్లు, 3డీ, పోషక విలువలతో కూడిన ఉత్పత్తులకు దప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రెండు సంస్థల శిక్షణ కార్యక్రమాలు ఆధునిక సాంకేతికతలకు అనుగుణంగా రూపొందించ బడ్డాయని, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

## గ్రామ అభివృద్ధిలో ముందంజలో ఉన్న సొసైటీ చైర్మన్

-కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాలగోని రాజగౌడ్

భిక్కనూరు, డిసెంబర్ 04 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి పెద్దమల్లారెడ్డి, గ్రామంలో సొసైటీ చైర్మన్ బాలగోని రాజ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసి సరైన టైంలోనే అమౌంట్ కూడా వారి ఖాతాలో జమచేస్తూ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించి తనదైన శైలిలో నిలిచారు, స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బారిలో నిలబడి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తను సాయశక్తుల కృషి చేస్తానని తెలుపుతు ముఖ్యంగా విద్యార్థులకు, యువతి, యువకులకు కావలసినటువంటి లైబ్రరీ మంజూరు చేయించి, గ్రంథాలయ భవనాన్ని ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానని అంతేకాకుండా గ్రామంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని, ముఖ్యంగా డ్రైనేజ్ సమస్యను పరిష్కరిస్తానని, గ్రామంలో ఉన్నటువంటి పెద్ద మల్లారెడ్డి నుండి బాగిర్తిపల్లి వెళ్లే దారిలో ఉన్నటువంటి చెరువుకు ఇరువైపులా లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తాను, గ్రామంలో కోతుల బెడదతో గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, ఈ పరిష్కారం కూడా తను ఎన్నికైన మరుక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు. తను చేసిన అభివృద్ధిని రైతులు గ్రామస్తులు అభినందిస్తూ ఈసారి తనకే పట్టం కట్టే విధంగా గ్రామస్తులు ఉన్నారని చెప్పొచ్చు, ఎన్నికల్లో 4 గురు సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు, కాంగ్రెస్ అభ్యర్థి అయినటువంటి బాలగోని రాజగౌడ్ కత్తెర గుర్తు తో ప్రజల ముందు ప్రచారం నిర్వహిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన విద్యార్థిని అభినందించిన ప్రధానోపాధ్యాయులు




ఓదెల డిసెంబర్ 04(తెలంగాణ పత్రిక)

ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి చదువుతున్న విద్యార్థి శ్రీరామ్ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు విద్యార్థిని పలువురు అభినందించారు రాష్ట్ర స్థాయి కబడ్డీ లకు ఎన్నిక కావడం హర్షణీయంగా మారింది. పాఠశాల క్రీడా రంగంలో మెరుగైన ప్రతిభ కనబర్చిన శ్రీరామ్ ఈ విజయంతో మరొక మెట్టు ఎక్కాడు.ఎంపికైన విద్యార్థిని మండల విద్యాధికారి వై రమేష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ , ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పీఈటీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీరామ్ క్రమశిక్షణతో సాధన చేస్తూ నిరంతరం ప్రతిభను చాటుతున్నాడు. రాష్ట్రస్థాయిలో కూడా తప్పకుండా మెరుగైన ప్రదర్శన ఇస్తాడు అనే నమ్మకం ఉంది'' అన్నారు.రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు మహబూబ్నగర్ జిల్లాలో జరగనున్నాయి. ఈ పోటీలలో పాల్గొనబోతున్న శ్రీరామ్ ను గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు అభినందించారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## కోటి రూపాయలు తో నిర్మిస్తున్న కల్వరి పనులను పరివేక్షించిన కార్పొరేటర్ బన్నాల

**– 3 నెలల్లో గా ఇరిగేషన్ నాలా పై కల్వర్టు పనులను పూర్తి చేస్తాం కార్పొరేటర్ బన్నాల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో సుమారు ఒక కోటి రూపాయలతో నిర్మిస్తున్న ఇరిగేషన్ నాలా పై కల్వర్టు పనులను పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అస్మత్ నగర్ నుండి నార్త్ కల్యాణపురి, మల్లికార్జున్ నగర్ మీదుగా చిల్కానగర్‌కి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో అధికారులకి పనులు జరిగే సమయాన తప్పనిసరిగా పర్యవేక్షణ ఉండాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవ కుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కచ్చితంగా





సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రజలకు చూపించే బాధ్యత తీసుకోవాలని ఆదేశించడం జరిగింది కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కల్వర్టు పనులు పూర్తయ్యేంతవరకు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని ప్రజల సహకారంతోనే పనులు త్వరత గతిన పూర్తి అయ్యే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో ఏఈ రాధిక బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్రెడ్డి కోకొండ జగన్ శ్యామ్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అతిశేష రాథోడ్ వారి సభ్యులు ప్రొఫెసర్ లాలయ్య సునీల్ గోపాల్ రావు మొదలగువారు పాల్గొన్నారు.

## శంషాబాద్ మున్సిపాలిటీ బిల్ కలక్టర్ పై స్థానికుల ఫిర్యాదు

**– ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకోసం లక్షలు వసూలు చేసినట్టు స్థానికుల అరోపన**

**– బిల్ కలక్టర్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు ఫిర్యాదు చేసిన స్థానికులు**

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 04 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి రెవెన్యూ సర్వే నెంబర్163లో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల స్థలాలు ఇవ్వగా మిగిలిన 24 ప్లాట్లు కబ్జా విషయం తెలిసిందే. అయితే ప్లాట్ల కబ్జాకు 10వ వార్డులో మున్సిపాలిటీ బిల్ కలక్టర్‌గా పని చేస్తున్న రాజశేఖర్ కబ్జా దారులకు సహకరిం చడమే కాకుండా పెద్ద మొత్తంలో డబ్బు వాసుల్



చేసినట్టు అరోపనలు వినిపిస్తున్నాయి. అమయక నిరుపేద ప్రజల నుండి ఇందిరమ్మ ఇంటి స్థలం ఇప్పిస్తామని లక్షలు వసూలు చేసిన దలారులకు సహకరించినట్టు స్థానికంగా రాజశేఖర్ పై అరో పనలు వినిపిస్తున్నాయని శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ సుమన్‌రావుకు స్థానికులు లిఖిత పూర్వకం గా ఫిర్యాదు చేశారు. మూడు రోజుల క్రితం ఇందిరమ్మ కాలనీలో కబ్జాకు గురైన ప్లాంట్లను పరిశీలించిన శంషాబాద్ తహసిల్దార్ రవిందర్ దత్ త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే తాజాగా కబ్జా చేసిన ప్లాట్లకు బిల్ కలక్టర్ సహకరించారని అరోపనలతో స్థానికులు రాజశేఖర్ పై ఫిర్యాదు చేశారు.రాజశేఖర్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మ గంటి అంజయ్య, రాచమల్ల జయసింహ, బాత్కు శ్రీనివాస్, బెదిరిపాటి సుధాకర్, రాచమల్ల రాజు, ఉప్పర అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగా, ధ్యానం ఔషధం లాంటిది

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 4 ( తెలంగాణ పత్రిక).

ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక యందు శ్రీరామచంద్ర మిషన్ ఆర్ట్ ఫుల్ లెస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ధ్యానం యోగ (మెడిటేషన్) సాధన చేయడం అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా హార్ట్ ఫుల్ నెస్ ఇంచార్జ్ రాజు ధ్యానం పై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి కళాశాల గ్రంథపాలకులు రామ్మోహన్ మాట్లాడుచూ.. విద్యార్థులు మానసిక ఒత్తిడిని తట్టుకోవాలంటే తప్పనిసరిగా ఏకాగ్రతతో ధ్యానం,యోగ నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ కే శోభన్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలంటే యోగా ధ్యానం ఎంతోఉపయోగపడుతుందని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మూడవరోజు హార్ట్ ఫుల్ నెస్ ప్రెజెంటర్స్ మల్లేశ్వరి,సునీత కళాశాల అధ్యాపకులు సిహెచ్ భాస్కర్,కత్తెర



శాల,రవీందర్ జైపాల్ రెడ్డి,కల్పనా, కరుణ శైలజ,సుమలత, స్వప్న, కళాశాల సిబ్బంది జమీల్, రాజశేఖర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 04 తెలంగాణ పత్రిక.

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల ఇన్చార్జిలకు పలు సూచనలను సూచించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా నిర్ణయిం చినటువంటి ఇన్చార్జిలకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల వారిగా ఓటర్లను సమయపరుస్తూ పార్టీ కొరకై కష్టపడిన అభ్యర్థులను గెలుపు దిశగా తీసుకువెళ్లాలన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా మాజీ జెడ్పిటిసి నీరటి రాజు ముదిరాజ్, కొలన్.మహేందర్ రెడ్డి బండి గోపాల్ యాదవ్ చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ , ఆయిల్ కుమార్ జాంగిర్



భాయ్ వెంకటేష్ ముదిరాజ్ సంతోష్ గౌడ్ గారు శ్రీనివాస్ శివాజీ శ్రీనివాస్ గౌడ్ చేవెళ్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసే హక్కును రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిందని ఆ హక్కును దుర్వినియోగం చేయకండి

**– ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నామినేషన్ దాఖలు చేయండి**

**– తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్**

వెల్దుర్తి మండల ప్రతినిధి,డిసెంబర్,04 (తెలంగాణ పత్రిక):

రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా భారత దేశ పౌరుడై ఉండి ఎన్నికలో పోటీ చేసే హక్కును రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిందని ఆ హక్కును దుర్వినియోగం చేయకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేయాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్



అన్నారు. గురువారం మండలంలో సర్పంచి రామినేషన్ల పర్వం రెండో రోజు కొనసాగుతుంది. నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఎంపీడీవో ఉమాదేవి తాసిల్దార్ శ్రీనివాస్ నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.రానున్న ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుందా మన్నా రు. ఒక్కొక్క గ్రామ పంచాయితీలో ప్రలోభాలకు గురిచేస్తూ ఒక్కన్నే నామినేషన్ దాఖలు చేయాలని చెప్పడం చట్ట విరుద్ధమని అన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. పోలీస్ తరపున కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 17న జరిగే ఎన్నికలను ప్రలోభాలకు లొంగకుండా ప్రజల మద్దతుతో జరుపుకుందాం అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఉమాదేవి తాసిల్దార్ శ్రీనివాస్ ఎస్ఐ రాజు ఉన్నారు.

## హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు వారి సహకారంతో శుక్రవారం రోజున రక్తదాన శిబిరం

**– రక్తదానానికి యువకులు ముందుకు రావాలి**

కామారెడ్డి, డిసెంబర్ 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని,ఈ రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొనాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యత భాగంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నంబర్ కి తెలియజేయాలని అన్నారు.ఈ సమావేశంలో బ్యాంకు క్లస్టర్ హెడ్ రూపేష్,కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ నరేష్ గౌడ్,సామల ప్రకాష్ పాల్గొన్నారు.

## జగిత్యాల పోలీస్ సేవలు ఆనందనీయం



జగిత్యాల జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి 04-11-2025

డ్యూటీలో మానవత్వం చాటుకున్న జగిత్యాల రూరల్ పోలీస్ కాని స్టేబుల్ ఉమర్ పట్టణ ప్రజలు మరియు డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ ఉమర్ కి అభినధనల ప్రశంషాల వర్షం జగిత్యాల జిల్లా ఓం శ్రీ సాయి దవాఖాన లో పి లక్ష్మి 62 కి అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తదాత కావాలని సమాచారం అందుకున్న వెంటనే స్పందించి డ్యూటీ లో ఉండికూడా తనవంతు సాయంగా రక్తదానం చేసినా దరూరు క్యాంప్ కి చెందిన ఉమర్ ను జగిత్యాల ఎస్ పి మరియు డిఎస్పి మరియు రూరల్ సిఐ ఎస్ ఐ మరియు సిబ్బంది అభినధించారు.

## గ్రామీణ ప్రాంత ఆవశ్యకత పై అవగాహన

**– పి ఆర్ ఏ చేసిన చైతన్య విశ్వవిద్యాలయం అగ్రికల్చరల్ విద్యార్థులు**




వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక).

హనుమకొండ చైతన్య విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ విద్యార్థులు గురువారం వీణవంక మండల కేంద్రంలో పి ఆర్ ఏ చేశారు.ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతం ఆవశ్యకత పై గ్రామీణ ప్రాంతంలోని రైతుల వద్దకు వెళ్లి ఏ పంటలు సాగు చేస్తారనేది. తెలుసు కోవడం జరిగింది. ఈ ప్రాంతంలో ఎక్కువగా వరి సాగు చేస్తారని తెలిపారు. వీణవంక గ్రామంలోని ముఖ్య కూడలిలను డ్రాయింగ్ వేసి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ ప్రాంతంలో నీటి నిల్వ ఎక్కువగా ఉంటుంది. అందుకోసమే వరి సాగును ఎక్కువ చేస్తారని విద్యార్థులు తెలియజేశారు. పత్తి ఇతర పంటలు తక్కువగా సాగు చేస్తారు. ఈ కార్యక్రమంలో మహేష్, విష్ణు వర్ధన్, అంజలి, విద్యార్థులు స్నేహ, కీర్తన, అక్షయ, ప్రజ్ఞ, వినీత, మధులత, సౌజన్య, శైలజ, నవీన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నియమల్ని ప్రతి ఒక్కరూ పాటించాలి ఎస్సై సోమేశ్వరి




సంగారెడ్డి డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం ఎస్సై సోమేశ్వరి బుధవారం మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల సంఘం నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందాలని తెలిపారు.డబ్బులు గానీ, ముందుగానే పంపిణీ చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాల్ని కట్టుబడి ఉండి ఓటును వినియోగించుకోవాలని సూచించారు.

## ఆశా డే కార్యక్రమం

భిక్కనూరు, డిసెంబర్ 04 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశాడే కార్య క్రమాన్ని డాక్టర్ దివ్య నిర్వహించారు, ఈ కార్య క్రమంలో మండలంలోని 41ఆశా వర్కర్లు మరియు 7 ఉప కేంద్రాల పరిధిలోని ఏఎన్ఎంలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య మాట్లాడుతూ సుఖ వ్యాధులు,హెచ్ఐవి ఎలా సోకుతాయో తెలియజేస్తూ, మరియు వాటి నివారణ మార్గాలు వ్యాధి సోకిన వారికి లభించే వైద్య సేవల గురించి తెలియజేశారు, ముఖ్యంగా యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య విద్యను అందించాలని సూచించారు, కార్యక్రమంలో ఆశా నోడల్ అధికారి రాణి, సూపర్వైజర్ సువర్ణ, రాజమణి, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

## జంపుల గాలయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**– 12000 ఆర్థిక సహాయం అందజేసిన నాయి బ్రాహ్మణులు**



మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 4:(తెలంగాణ పత్రిక):–

మిర్యాలగూడ పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణుడు జంపుల గాలయ్య అనారోగ్యంతో గురువారం మృతిచెందగా విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్, నూకల వేణుగోపాల్ రెడ్డి తో కలిసి వారి స్వగృహానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 12వేల రూపాయల ఆర్థిక సహాయంను సంఘ సభ్యులు ద్వారా కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి కుటుంబానికి అండగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎల్లప్పుడు ఉంటుందని అధైర్యం చెందవద్దని మనోధైర్యాన్ని కల్పించారు.వారి వెంట గౌరవ అధ్యక్షులు వెలిజాల హనుమంతు పట్టణ అధ్యక్షులు రాయించు నర్సింహా, గోలి గిరి, నాగవెల్లి గిరి, కామోజీ వెంకన్న, ఆర్కపల్లి సత్య నారాయణ, ఆలగడప తాండావకృష్ణ, కిట్టు మరియు తదితరులు పాలొగొన్నారు.

## శివ శంకర మహామాయ దేవాలయములో పౌర్ణమి ప్రత్యేక పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక

శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం ఉప్పల్ లో మార్గశిర మాస పౌర్ణమి సందర్భంగా సుదర్శన హెూమం అమ్మవారి విశేష పూజలు తీర్థ ప్రసాద వితరణ జరిగింది ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి రాజగోపాల చారి శ్రీనివాస్ మధు పవన్ చోల్లేటి పురుషోత్తం శ్రీనివాస్ శ్రీధర చారి గోపి పాలకూర్ల రమేష్ శ్రీనివాస్ శర్మ బజార్ జగనాథ్ గౌడ్ శామీర్ పేట హనుమంత్ రెడ్డి మామిళ్ల బాలరాజ్ పాపయ్య గౌడ్ శ్రీనివాస్ రెడ్డి పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి పడకంటి నర్సింహా చారి మహేష్ జగన్ బిక్షపతి రామ్ ప్రకాష్ గోపి చారి పసుపు నేటి రమేష్ రాజు సందీప్ మహేష్ కుమార్ భవాని శంకర్ లక్ష్మణ్ సంతోష్ కుమార్ బంటి శ్రీను శ్రీనివాస్ గౌడ్ గణేష్ గౌడ్ యది గౌడ్ వెంకటేష్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి గ బుడిగె పుల్లమ్మ నామినేషన్



సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 04

సర్వారం గ్రామం గరిడేపల్లి మండలం లో స్థానిక పంచాయతీ ఎన్నికలు లో 3వ విడత రెండొవ రోజు ఈరోజున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగ బుడిగె పుల్లమ్మ నామినేషన్కి మొత్తం రుసుము 1000రూపాయిలు 1000 నాణాలు తొ నామినేషన్ వెయ్యడం జరిగింది.

## శ్రీ దత్త జయంతి మహెూత్సవము ముఖ్యఅతిథిగా సిఐ గోవిందరెడ్డి తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక



శ్రీ దత్తజయంతి మహెూత్సవం శోభాయ మానంగా పప్పుల అంజిరెడ్డి ఆధ్వర్యం లో శ్రద్ధా భక్తులతో నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని దత్తాత్రేయ స్వామి వారిని ప్రార్థించారు కార్యక్రమంలో దత్తస్వామి అభిషేకం ప్రత్యేక పూజలు హెూమాలుఅలంకరణ సేవలు నిర్వహిం చబడగా భక్తులు విశేషంగా హాజరై స్వామి వారికి నమస్కరిం చారు కార్యక్రమం సందర్భంగాదత్తమాల మంత్రము దత్త మూలా మంత్రము పంచాక్షరి మంత్రము వంటి పారాయణాలు శ్రావ్యంగా వినిపించాయి స్వామి వారి కృపతో ప్రజలకు శాంతి ఆరోగ్యం, సమృద్ధి కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# ఊటుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి ఏకగ్రీవం

అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 4, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం,అన్నపురెడ్డిపల్లి మండలం, ఊటుపల్లి గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అభివృద్ధి చూసి గ్రామ ప్రజలు సర్పంచ్ అభ్యర్థి వాడే వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ తరఫున ఏకగ్రీవంగా ఊటుపల్లి గ్రామ ప్రజలు ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఊటుపల్లి పంచాయతీ పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నారు దానికి కృతజ్ఞతగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి రిటర్న్ గిఫ్ట్ గా సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి



వాడే వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎంచుకున్నారు

ఏకగ్రీవం కావడానికి కాంగ్రెస్ పార్టీ ఊటుపల్లి నాయకులు ముఖ్య భూమిక పోషించారు ఈ కార్య క్రమంలో మాజీ డిసిసి సభ్యులు కట్టా శివ, పోట్రు వెంకటేశ్వరరావు,నరుకుల్ల కృష్ణయ్య, నన్నక వెంకట రామారావు,లింగ బోయిన వెంకటరామయ్య, కోలా విజయ్ బాబు, పిట్టల చిన్న, పిచ్చయ్య ఇమ్మడి వెంకటేశ్వరరావు జగన్నాథం మాణిక్యాల సత్యం సోమయ్య, కర్రీ మల్లయ్య, ఇమ్మడి శ్రీనివాసరావు ఏకగ్రీవం విజయవంతం చేశారు. ఏకగ్రీవం చేసి నందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికల నియమావళిని పాటించండి ఎన్నికల పరిశీలకులు పి.మనోహర్.

లక్షెట్టిపేట, డిసెంబర్ 4, తెలంగాణ పత్రిక :

స్థానిక సంస్థల ఎన్నికల్లో నియమావళిని పాటిం చాలని రాష్ట్రస్థాయి ఎన్నికల పరిశీలకులు పీ మనోహర్ అన్నారు. గురువారం పట్టణంలోని కే ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో మొదటి విడతలో హాజీపూర్, లక్షెట్టిపేట్, దండేపల్లి, జన్నారం మండలాల్లో జరుగు తున్న ఎన్నికలలో సర్పంచ్గా పోటీ చేస్తున్న అభ్యర్థుల కు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులందరూ సామరస్య పూర్వకంగా ఎన్నికల నిర్వహణకు సహకారం అందిం చాలని కోరారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని కోరారు. నియమ నిబంధనలు పాటించక పోతే పలు రకాల కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. అంతేకాకుండా పలు రకాల నియమ నిబంధనల గురించి వివరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్, అదనపు ఎన్నికల అధికారి చంద్రయ్య మాట్లాడుతూప్రజాస్వామ్య వ్యవస్థ లో గ్రామస్థాయి ఎన్నికలు చాలా కీలకమన్నారు. ఎన్నికలలో అభ్యర్థులందరూ ఎలాంటి కుల,మత విద్వేషాలకు పోకుండా సామరస్య వాతావరణంలో ఎన్నికలు జరుపుకొని గ్రామ అభివృద్ధిలో పాలుపంచు కోవాలని సూచించారు. అనంతరం ఎన్నికల వ్యయ



పరిశీలకులు రాజేశ్వర్ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థికి రూ. లక్ష యాభై వేలు,వార్డు అభ్యర్థికి రూ 30వేల ఖర్చు చేయడానికి పరిమితి ఉంటుందన్నారు. అభ్యర్థులందరూ దీని దృష్టిలో ఉంచుకొని నూతనం గా తెరిచిన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల లావాదేవీలు జరిపి, ఎన్నికల ఖర్చులను మండల స్థాయిలో ఉన్న సహాయ వ్యయ పరిశీలకులకు అందజేయాలన్నారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు జరుపుకోవాలని, ఎక్కడ కూడా లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా పోలీస్ వారు సూచించి ఇచ్చిన సమయంలోనే సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి పోలీస్ వారికి సహకరించాలని, పోలీస్ శాఖ సూచనలు గమనించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ అభ్యర్థులకు సంబంధించి సమావేశాలకు గాని, ర్యాలీలకు గాని, లౌడ్ స్పీకర్ల గాని వారు ఉపయో



గించే ఒక వాహనానికి కానీ స్థానిక తహసీల్దార్ నుంచి పర్మిషన్ లెటర్ తప్పనిసరిగా తీసు కోవాల న్నారు. ఈ పర్మిషన్ లకు స్థానిక ఎస్ హెచ్ ఓ నుండి రికమాండ్ అయిన తరువాతనే తహశీల్దార్ పర్మిషన్ ఇస్తారని సూచించారు. ముఖ్యంగా 11న ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని,ఇది గమనించి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏం పీ డీ ఓ సరోజ,లక్షెట్టిపేట్, దండేపల్లి, జన్నారం తహశీల్దార్లు దిలీప్ కుమార్, శ్రీనివాస్ రావు దేశ్ పాండే, రోహిత్ దేశ్పాండే, రాజ మనోహర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు స్వరూప్ రాజ్, గోపతి సురేష్, తహసీద్దీన్, అనూష, తిరుపతి, సహాయ వ్యయ పరిశీలకులు, మాస్టర్ ట్రైనర్లు, సర్పంచ్ అభ్యర్థులు అభ్యర్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుని భవిష్యత్తు లక్ష్యాలతో ముందుకు సాగాలి

**– బాల,బాలికల విద్య,భవిష్యత్తు మరియు రక్షణ అంశంపై అవగాహన కార్యక్రమం**

**– బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ షేక్ నాగుల్ మీరా**

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 04

సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్)ఆదర్శ పాఠశాల కాలేజీ సూర్యాపేటలో బాల రక్ష భవన్– జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అబ్బాయిలు– అమ్మాయిలకు విద్య, భవిష్యత్తు లక్ష్యాలు, పిల్లల చట్టాలు, ఆన్లైన్ సేఫ్టీ, సురక్షిత ప్రవర్తన మరియు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం




నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ షేక్ నాగుల్ మీర విద్యార్థులకు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుని భవిష్యత్తు లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల హక్కులు,బాధ్యతలు అబ్బాయి అమ్మాయి పరస్పర గౌరవం,ప్రేమ పేరుతో మోసపోకుండా జాగ్రత్తలు గురించి వివరించారు.మంచి స్నేహాలు, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం వంటి అంశాలను విద్యార్థులకు సూచించారు యం.వి.ఎఫ్ స్వచ్ఛత సంస్థ వత్సవాయి లలిత ఆడపిల్లలు ఈ వయసులో వచ్చే పరిణామాలకు లోను రాకుండా ధైర్యంగా ఉండాలని, చెడు స్నేహాలకు వ్యతిరేకంగా ఉండాలని ప్రతి ఒక్కరూ బాలివాహాలు చెయ్యకుండా ఉండాలంటే ఆడపిల్ల మంచిగా చదువుకోవాలన్నారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**– బిజెపి మండల ఇన్చార్జి డా. సిరంగి సంతోష్ కుమార్**

ఆత్మకూరు :డిసెంబర్ 04, (తెలంగాణ పత్రిక):

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించు కోనేందుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల ఇన్చార్జ్ డాక్టర్ సిరాఙ్జి సంతోష్ కుమార్ అన్నారు.గురువారం ఆత్మకూర్ మండలంలోని బిజెపి జిల్లా నాయకులకు మండల పదాధికారులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచివార్డ్ మెంబర్లు స్థానాలకు పోటీ చేయాల్సింది గా స్థానిక ఎన్నికల ఆత్మకూరు మండలం ఇన్చార్జి డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ కొందరు నాయకులు బిజెపి బీఆర్ఎస్ పార్టీ మండలంలో



అలయన్స్ అయిందని బూటకపు ప్రచారం చేస్తున్నారు బీజేపీ కి ప్రజలలో వస్తున్నటువంటి ఆదరణను చూసి తట్టుకోలేక అబద్దం ప్రచారం చేస్తున్నారు అలాంటి ప్రచారాన్ని మండలంలో ఎవరు నమ్మవద్దని కోరడం జరిగింది మండలంలో అన్ని గ్రామాల్లో పోటీ చేయాల్సిందిగా జిల్లా నాయకులు మండల నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని అన్నారు పెంచికలపేట సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసినటువంటి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి వేల్పుగొండ శాంత రవి నామినేషన్ కార్య క్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మండల ప్రజలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పిటిసి టింగిల్ కారి సత్యనారాయణ బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు కొలగాని సుధాకర్ బోల్లికొండ వెంకటేశ్వర్లు ఇలసరపు రత్నాకర్ అల్లి మహేందర్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో మరణించిన సెక్యూరిటీ గార్డు ను పరామర్శించిన వనంపల్లి జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 04 తెలంగాణ పత్రిక.

కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో వెంకటేశ్వర కాలనీలో దిలీప్ కుమార్ అనే సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా సత్య దుర్గా కంపెనీ లో సెక్యూరిటీ గార్డుగా శివధాని యాదవ్ వయసు 58 సంవత్సరాలు, స్వస్థలం రోతోస్, దవాయి బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి విధులు నిర్వహిస్తూ కంపెనీలో మరణించడం జరిగింది. కంపెనీలో కార్మికుడు మరణించాడని సమాచారం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కంపెనీ దగ్గరికి వెళ్లి తోటి కార్మికులతో మాట్లాడి మరణించిన కార్మికునీ భార్య ముగ్గురు ఆడపిల్లలు బీహార్ లోని సొంత గ్రామంలో ఉన్నారని తెలిసుకొని. కంపెనీ యజమాని ఎం.వి. కొండారెడ్డి తో మాట్లాడి మరణించిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని రూ. 3లక్షల20 మాట్లాడి డిడి ద్వారా ఇప్పించారు. సెక్యూరిటీ ఏజెన్సీ అయినా దిలీప్ కుమార్ నీవు బీహార్ లోని వారి సొంత గ్రామానికి డెడ్ బాడీని తీసుకుపోయే ఖర్చంత భరించాలనితెలిపారు. కాటేదాన్ లో అనుమతి లేని



పరిశ్రమలలో యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులను పరిశీలించి న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 4 తెలంగాణ పత్రిక**

ఉప్పల్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించి పనుల ఆలస్యానికి కారణాలు అడిగి తెలుసుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉప్పల్ ఫ్లై ఓవర్ ను 8 ఏళ్లుగా కడుతూనే ఉన్నారు ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఉప్పల్ ప్రజల పరిస్థితి మారటం లేదు. ఈ అంశంపై నేను శాసన మండలిలో ప్రశ్నిస్తే మంత్రి కోమటి రెడ్డి స్పందించారు త్వరలోనే సమీక్ష చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఆ తర్వాత కాంట్రాక్టర్ ను మార్చారో లేదో తెలియదు కానీ ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లు ఉంది జాగృతి జనం బాటలో భాగంగా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తేవటానికి మేము



ఇక్కడకు వచ్చాం ఘట్కేసర్ వరకు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నారు 8 ఏళ్లుగా కడుతున్నారంటే ప్రజల పట్ల ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తోంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కో ఆర్డినేషన్ లేకపోవటం కారణంగానే ఆలస్యమవుతోంది కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు పూర్తి చేయించాలి ఈ ప్రాంత ఎంపీ ఈటల రాజేందర్ ఇక్కడకు వచ్చి పరిస్థితిని చూడాలి సెంట్రల్ ప్రాజెక్ట్ కనుక బీజేపీ ఎంపీ ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి స్థానిక ఎమ్మెల్యే కూడా ఇక్కడకు వచ్చి నిరసన తెలిపి వెంటపడి పనులు చేయించాలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలి లేదంటే మా సంస్థ తరపున మేమే ప్రభుత్వం వెంట పడి పనులు చేయిస్తాం ఈ కార్యక్రమంలో గోపు సదానంద్ ఈగ సంతోష్ కృష్ణ నాయక్ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేష్ ఖని కోల్ మైన్ సింగరేణి కార్మికుల తో నడిపించలి

**- కాపుకృష్ణ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి ( తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం )**

**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి:-తెలంగాణ ముఖ్య కార్యకర్తల సమావేశం రామవరం టీబీజీఎస్ ఆఫీస్‌లో గడప రాజయ్య వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షతన జరిగింది. సత్తుపల్లికి డిప్యూటేషన్ పై వెళ్లిన వారందరిని వెంటనే వీ కే కోల్ మైన్‌కు తీసుకురావాలని కోరటం జరుగుతుంది. సింగరేణిలో కార్మికుల దొంగ మాటలు చెప్పి గెలిచినా రెండు యూనియన్లు ట్రాన్స్ఫర్ డిప్యూటేషన్ పైరావిలకు



పరిమితం ఐనారు. గత వంద సంవత్సారాల నుండి సింగరేణి ద్వారా కొత్తగూడెం ప్రాంతంలో సింగరేణి కార్మికులతో బొగ్గు తవ్వకాలు చేశారు. కొత్తగా ప్రారంభమైన వెంకటేష్ కోల్ మైన్‌లో బొగ్గును ప్రైవేటు వారితో తవ్వకాలు చేయుట కొరకు సింగరేణి యాజమాన్యం ప్రయత్నలు చేస్తూన్నట్లు తెలుస్తుంది. కావున తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం వీక్ సీఎం నీ సింగరిణి కార్మికుతోనే నడిపించాలి అని యాజమాన్యం ను కోరటం జరుగుతుంది. ఈ యొక్క సమావేశంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ గారు, సెంట్రల్ కమిటీ మెంబర్ ప్రసాద్, ఈశ్వర్, బోరింగ్ శంకర్, బ్రాంచ్ సెక్రటరీలు రవివర్మ, తిరుపతి, అశోక్, పిట్ సెక్రటరిలు జి ఎస్ శ్రీనివాసరావు, జైపాల్, సూర్యనారాయణ, విజయ్ భాస్కర్ ఆంజనేయులు, రాంబాబు,అశోక్,, తదితులు పాల్గొనడం జరిగింది.

# ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు





**మాడ్గులపల్లి/నల్గొండ/డిసెంబర్ 4:(తెలంగాణ పత్రిక):-**

రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలం లోని ఇసుకబావిగూడెం, తోపుచర్ల, సిత్యాతండ గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు తంగిళ్ళ లలిత సీతారాం రెడ్డి, నన్నేబోయిన పార్వతమ్మ రమేష్ యాదవ్, రాయారపు ఉమారాణి వెంకన్న, పలు వార్డులలో టిఆర్ఎస్ నాయకులు పాలుట్ల బాబయ్య నిమ్మల నవీన్ రెడ్డి, జెర్రిపోతుల రాములు గౌడ్ లతో పాటు తమమద్దతు దారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థులు లలిత, నన్నేబోయిన పార్వతమ్మ, రాయరపు ఉమారాణి, మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాలలోకి వచ్చిన తమను గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఆదరించాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలన లో గ్రామాలలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రజలు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించేం దుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# దోమకొండ ను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**- ఎన్నికల ప్రచారంసర్పంచ్ అభ్యర్థి ఐరేని నర్సయ్య**

**కామారెడ్డి, డిసెంబర్ 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని సమస్యలను పరిష్కరించిఅభివృద్ధికి కృషి చేయాలని సదుద్దేశంతో రెండవసారి సర్పంచ్ ఎన్ని కలలో పోటీ చేస్తున్నానని మాజీ సర్పంచ్ ఐ రేణి నరసయ్య తెలిపారు. దోమకొండకు పాత తాలూకా కేంద్రంగా పేరు ఉన్నప్పటికీ అభివృద్ధికి దూరంగానే ఉండిపోయిందని గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా దోమకొండ అభివృద్ధిలో వెనుకబడిందని ఆయన అన్నారు. పాత తాలూకా కేంద్రంగా ఉన్నప్పటికీ గతంలో దోమకొండ కు ఎంతో ప్రాధాన్యత ఉన్నప్పటికీ మార్కెట్ యార్డ్ భిక్కనూరు లో ఏర్పాటు చేశారు డిగ్రీ కాలేజీ ఏర్పాటు కాలేకపోయింది డిగ్రీ కాలేజీ ఏర్పాటు కోసం వంద రోజులు డిగ్రీ కాలేజ్ సాధన సమితిఆధ్వర్యంలో తాను నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. మార్కెట్ యార్డ్ ఏర్పాటు డిగ్రీ కాలేజ్ మంజూరుకు తాను సాయి శక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు. గ్రామంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని ఆయన అన్నారు తాను గతంలో సర్పంచిగా ఉన్నప్పుడు తాను ఎలా పని చేస్తాను అందరికీ తెలుసు నేనని అన్ని కులాలు తనకు మద్దతిస్తున్నాయని ఆయన అన్నారు. గ్రామంలో ఎక్కువ జనాభా గల



పద్మశాలి కులం నుండి ఒకే ఒక అభ్యర్థి సర్పంచిగా పోటీలో ఉన్నందున కులస్తులందరూ తను గెలిపించడానికి ముందుకు వచ్చారని ఆయన అన్నారు. గ్రామంలో నీ యువకులు మహిళలు తనను గెలిపించి అభివృద్ధి పనులు చేసేందుకు సహకరించాలని ఆయన కోరారు.

# ఇబ్రహీంపట్నం ఇన్చార్జ్ సబ్ రిజిస్టార్ పై మంత్రి కార్యాలయంలో ఫిర్యాదు

**- తెలంగాణ భూముల పరిరక్షణ సమితి కోశాధికారి మందలింగం**

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్,రిజిస్ట్రేషన్ స్టాంపులు,తెలంగాణ సచివాలయంలో ఫిర్యాదు**

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 04(తెలంగాణ పత్రిక):**

ఇబ్రహీంపట్నం ఇన్చార్జి సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ భూముల పరిరక్షణ సమితి కోశాధికారి మందలింగం గురు వారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని ముఖ్య మంత్రి కార్యాలయం,రెవెన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయం,కమిషనర్ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ స్టాంపులు,జిల్లా కలెక్టర్ కి గురువారం ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా, యాచారం



మండలం, కుర్మిద్ద గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 332ను గత సంవత్సరం 2024 డిసెంబర్ 06న కోర్టు నుండి ఎలాంటి ఆదేశాలు లేకుండా నిషేధిత జాబితాలో చేర్చడం వెనుక లక్షలాది రూపాయలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి అని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయమై సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా తప్పుడు సమాచారం ఇచ్చారు అని అన్నారు. గత కొంతకాలంగా ఇలాంటి ఆరో పణలు చాలా వచ్చి, ఫిర్యాదులు చేసినా కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని అందుకే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వేరువేరుగా ఫిర్యాదు చేశాను అని వెంటనే అధికారులు పూర్తి దర్యాప్తు చేసి అక్రమాలకు పాల్పడుతున్న ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మందలింగం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్లు అవినీతికి పాల్పడుతున్నట్లు ఏసీబీ దాడుల్లో వెలుగు చూస్తున్న విషయం తెలిసిందే.

# విద్యార్థులే ఉపాధ్యాయులుగా



**సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 04**

హుజూర్ నగర్ పట్టణంలోని స్థానిక వాగ్దేవి హై స్కూల్ నందు స్వపరి పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా,రాష్ట్ర మంత్రులుగా,కలెక్టర్, DEO, MEO, ప్రిన్సిపాల్ గా తమ తమ పాత్రలను పోషించి అలరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెన్ జాల.జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ నిడిగొండ గంగాధర్ లు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులలోనే కాకుండా క్రమ శిక్షణ తోఈరోజు వారు పోషించిన పాత్రలను నిజ జీవితంలో సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మీ, మౌనిక, రుక్షణ, సుష్మా, కళ్యాణి, మనీషా,ఉమ,సునీత,మనోజ్ఞ, జ్యోతి, విజయశ్రీ, గృహ, ఉపేంద్ర, రమ్య, సునీత, ఇంద్రజ పుష్ప తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతారాంపురం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బస్వ సువర్ణ



**దేవరుప్పుల, డిసెంబర్ 4 (తెలంగాణ పత్రిక):**

భారతీయ జనతా పార్టీ బలపరిచిన సీతారాంపురం గ్రామసర్పంచ్ అభ్యర్థి గా బస్వ సువర్ణ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్ కుమార్, బిల్లా వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్, నాయకులు బస్వ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ



**నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 4, తెలంగాణ పత్రిక,**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపద్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఇంటర్ డిస్ట్రిక్ బార్డర్ చెక్ పోస్ట్ ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల సమయంలో అక్రమ రవాణా, నగదు, మద్యం అనుమానస్పద వ్యక్తులను తనిఖీలు కఠినంగా నిర్వహించాలని సూచించారు.. ప్రజలు స్వేచ్ఛగా, భయభ్రాంతి లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్టీమ్ ఇంచార్జీ సాయి కుమార్, రవీంధర్ సిబ్బంది పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీని విడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన తోట సత్తిరెడ్డి



**మాడ్గులపల్లి/నల్గొండ/డిసెంబర్ 4:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికలవేళ పార్టీ ఫిరాయింపులు కొనసాగుతున్నాయి. మాడుగులపల్లి మండలంలోని పాములపాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట సత్తిరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ సర్పంచ్ యాదవ్ లక్ష్మీ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. స్థానిక మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీలో పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ ఈనెల 14న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో కెసిఆర్ హయాం లో ప్రభుత్వ పదాలు అందిపుచ్చుకున్న వారే టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తారని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, మాజీ సర్పంచ్లు లక్ష్మీ నరేందర్ రెడ్డి, జానయ్య, టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చింతకాయల సైదులు, వేముల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## రాజారామ్ తండా సర్పంచ్ గా భూక్య తిరుపతి నాయక్



కథలాపూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 4

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం రాజారామ్ తండా గ్రామంలో సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి ఎన్నికల అధికారి శ్రీరామ్ కిషన్ గురువారం ధృవీకరణ పత్రాలు అందజేశారు సర్పంచ్ గా భూక్య తిరుపతి నాయక్, ఉప సర్పంచ్‌గా లకవత్ రాజేందర్, వార్డు సభ్యులుగా లకావత్ పద్మ, లకావత్ జ్యోతి, భూక్య లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అన్నారు.

## సంగారెడ్డి మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ జరగకుండా చూడాలి




సంగారెడ్డి డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి మెడికల్ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన సమావేశంలో జిల్లాన్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సౌజన్య మాట్లాడు తూ, కళాశాలలో ర్యాగింగ్లు జరగకుండా అధ్యాపకులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ర్యాగింగ్ కు పాల్పడితే విద్యార్థులు జైలు శిక్షకు గురవుతారని, విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవదని ఆమె విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు విద్యార్థులు చదువుకోవడానికి వచ్చారు గాని ర్యాగింగ్లకు కొట్లాటలకు రాలేదు కాబట్టి ఏ ఒక్క విద్యార్థి కూడా ర్యాగింగ్ అనే పదం రాకుండా కొట్లాటలు రౌడీయిజం చేయడం మంచిది కాదని ఆమె సూచించారు. విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టి మంచి డాక్టర్ గా పేరు తెచ్చుకొని మంచి మదల్గొట్టి ప్రతి విద్యార్థి మంచి పేరు సంపాదించుకోవాలని ఆమె సూచించారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా, నియామక పత్రం అందుకున్న తోట దేవి ప్రసన్న



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక,)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గాంధీభవన్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్,అధ్యక్షతన జరిగిన టిపిసిసి కార్యవర్గ సమావేశంలో పార్టీ ఏఐసిసి ఇన్చార్జి శ్రీ మీనాక్షి నటరాజ్యం డిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, చేతుల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియామక పత్రం అందుకున్న తోట దేవి ప్రసన్న,

## అనాధ పిల్లలకు దుబ్బట్లు అందజేశారు




సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 04

శెట్టిపాలెం అనాధ ఆశ్రమంలోని అనాధ పిల్లలకు బొల్లెంపల్లి వెంకటేశ్వరులు జ్ఞాపకర్థం బొల్లెంపల్లి వెంకటమ్మ అనాధ పిల్లలకు అలప హారం మరియూ దుబ్బట్లు దానం చేసారు. ఈ కార్యక్రమంలో లో వారి కుమార్తెలు అరుణ, సంధ్య, అల్లుడు ప్రశాంత్, మనమరాళ్లు క్యాండీ, రియా, విక్కి, పాల్గొన్నారు.

## గూడూరు మండలంలో ఊపందుకున్న గ్రామపంచాయతీల ఎన్నికల ప్రచారాల జోరు





- ప్రచార రథాలతో, కళాకారుల బృందాలతో హోరెత్తిస్తున్న రాజకీయ పార్టీలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం డిసెంబర్ 04. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సర్పంచి వార్డ్ మెంబర్ల ఎన్నికలలో భాగంగా ప్రచార రథాలతో కళా బృందాలతో, హోరెత్తిస్తున్న ప్రచారాలు. ఈ ఎన్నికల ప్రచారాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక గూడూరు మండల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేసిన గూడూరు పోలీస్ స్టేషన్, సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమాలలో ఇరువురి పార్టీల నాయకులు, కార్యకర్తలతో, ఎవరికి వారే వారి గెలుపుల కోసం, ప్రచారాలను కొనసాగిస్తూ ఎన్నికల ప్రచారాల ఊపును ప్రజల మధ్యకు తీసుకువచ్చారు. ఎన్నికల ప్రచారాల సందడిని జోరుగా గూడూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మండలం అని శెట్టిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యాలని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో



ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు అన్నారు





(తెలంగాణ పత్రిక డిసెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

గ్రామ పంచాయతీ ఎన్నికల పురస్కరించుకొని ఖమ్మం డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలంలో ఎన్నికలకు నామినేషన్ వేసిన సర్పంచులు, వార్డ్ సభ్యుల అభ్యర్థులతో గణేష్ గార్డెన్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గ దర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని, స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ బ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి,, సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

## తిమ్మరావుపేట నామినేషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలన

ఏన్కూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 04:

ఏన్కూరు మండలంలోని తిమ్మరావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని గౌరవనీయులైన ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీజ సందర్శించారు. అక్కడి సౌకర్యాలు, భద్రతా వ్యవస్థలు, నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు ముఖ్య సూచనలు చేస్తూ, ఎన్నికల నియమాల పాటించాలని, ప్రశాంతంగా ప్రక్రియ సాగాలని



ఆదేశించారు. నామినేషన్ కేంద్రంలో హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు వంటి సౌకర్యాలు సరిగ్గా ఉన్నాయో తనిఖీ చేశారు. అభ్యర్థులు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా జరగాలని స్థానిక అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఓ పి.భాగ్యశ్రీ, ఎంపీడీవో జీవీస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలి ప్రొఫెసర్ యాదగిరి రావు

కామారెడ్డి, డిసెంబర్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో గురువారం వి హబ్ (ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్) ఫౌండేషన్ (తెలంగాణ ప్రభుత్వం) అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో భాగంగా వారు తె.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరి, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి నాగరాజు, ఆర్ సైన్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ ను సోషల్ వర్క్ విభాగం అధిపతి డాక్టర్ అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి ఆధ్వర్యంలో కలిసి ఫౌండేషన్ ఉద్దేశాలను వివరించి బ్రోచర్లను వారికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఫౌండేషన్ డైరెక్టర్ జహీద్ అక్బర్ షేక్ మాట్లాడుతూ, ఈ ఫౌండేషన్ ద్వారా మహిళా



పారిశ్రామికులను ప్రోత్సహించడానికి స్థాపించబడిన దేశంలోనే మొదటి రాష్ట్ర ప్రభుత్వ ఇంక్యుబేటర్ అని తెలిపారు. విద్యార్థి కేంద్రీకృత కార్యక్రమాలలో భాగంగా విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో ముఖ్యంగా బాలికల్లో ఆవిష్కరణ, నాయకత్వ నైపుణ్యాలు డిజిటల్ లిటరసీ ఎంటర్ప్రెన్యూర్ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ సంస్థ పనిచేస్తుందని తెలియజేశారు. ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ ఉహ, టీమ్ మెంబర్స్ తాజ్దార్ అలీ, మేఘన, సౌమ్య శ్రీ విద్యార్థుల్లో ఉన్న



నైపుణ్యాలను వెలికి తీయడానికి వివిధ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం సోషల్ వర్క్ విభాగం అధిపతి డాక్టర్ అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చే రెండు వారాల శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తులో విద్యార్థులు మంచి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.